



రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 182 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శుక్రవారం 26 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 182 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 26 FRIDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# రాజకీయాల్లో జగన్ అనర్హుడు - అక్రమ కేసులు పెట్టిన అధికారులను శిక్షించేందుకు సిద్ధం

## వైఎస్సార్సీపీ పాలనలో అదుపు తప్పిన శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల



అమరావతి,జులై 25:వైఎస్సార్సీపీ పాలనలో అదుపు తప్పిన శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఇదే విషయమై హెూం మంత్రి అనిత మండలిలో శ్వేతపత్రం విడుదల చేశారు. శాంతిభద్రతలు విఫలమయ్యాయని వైఎస్సార్సీపీ నేతలు దిల్లీలో నిరసన తెలుపుతున్నారు.. లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వర్తించడం ఎన్డీఏ ప్రభుత్వం బాధ్యత.. తప్పుడు రాజకీయాలు చేస్తే సహించం అని చంద్రబాబు హెచ్చరించారు. నాగరిక ప్రపంచంలో వామపక్ష తీవ్రవాదం మంచిది కాదని, గ్రేహౌండ్స్, ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఏపీలో చాలావరకు వామపక్ష తీవ్రవాదం నియంత్రించామని చెప్పారు. సీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేయాలనే దృఢసంకల్పంతో వెళ్లామని, రాయలసీమలో ఫ్యాక్షనిజం లేకుండా పోవడానికి టీడీపీ కారణమని పేర్కొన్నారు.

**రౌడీలపై ఉక్కుపాదం మోపాం:**తమ పాలనలో రౌడీలపై ఉక్కుపాదం మోపామని, పీడీ చట్టం ప్రయోగించామని సీఎం తెలిపారు. దాదాపు 14,770 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాని, పోలీసులు బాధ్యతగా పనిచేయాలని బాడీ వోర్న్ కెమెరాలు పెట్టామని, శాంతిభద్రతల నిర్వహణతో ప్రతి ఒక్కరిలో నమ్మకం వచ్చిందని చంద్రబాబు తెలిపారు.

**ఫ్యాక్షన్ నియోజకవర్గాలుగా మార్చారు:**ఐదేళ్లలో రాజకీయాలను ఉపయోగించుకుని ఫ్యాక్షన్ నియోజకవర్గాలుగా చేశారని చంద్రబాబు మండిపడ్డారు. వైఎస్సార్సీపీ పాలనలో పోలీసు వ్యవస్థను పూర్తిగా విధ్వంసమైందని చంద్రబాబు తెలిపారు. పోలీసుల అండతో ప్రజాస్వామ్య పునాదులపై దాడులు చేశారని, గత పాలనలో ఎంతో మంది మానసికంగా, శారీరకంగా మనోవేదన పడ్డారని సీఎం చంద్రబాబు అన్నారు. వైఎస్సార్సీపీ నేతలతో విభేదిస్తే పోస్టింగ్ లేకుండా వీఆర్‌లో ఉంచేవారని, ఐదేళ్లపాటు వీఆర్‌లో ఉన్న అధికారులు కూడా ఉన్నారని వెల్లడించారు.

**ఏకంగా 17 కేసులు పెట్టారు**

బాబ్లీ కేసు తప్ప తనపై గతంలో ఎప్పుడూ కేసులు లేవని, వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక ఏకంగా 17 కేసులు పెట్టారని చంద్రబాబు తెలిపారు. తనతో పాటు పవన్ కల్యాణ్‌పై ఏడు కేసులు పెట్టారన్న సీఎం.. ప్రతిపక్ష నేతలను **(మిగతా 3వ పేజీలో)**



# రైతుభరోసా అమలుపై ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన..!

అమరావతి :ఏపీ ప్రభుత్వం రైతు భరోసా పైన స్పష్టత ఇచ్చింది. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన వైఎస్సార్ భరోసా పేరును మార్పు చేసింది.ప్రతీ రైతుకు రూ 20 వేలు ఇస్తామని ఎన్నికల హామీగా పేర్కొంది. ఇప్పుడు రైతు భరోసా అమలు పైన ప్రభుత్వం కీలక అంశాలను వెల్లడించింది. ప్రతీ రైతు భూమిని వెబ్ ల్యాండ్ లో పెడతామని ప్రకటించింది. కౌలు రైతు చట్టం గురించి కీలక నిర్ణయం తీసుకుంది.

**రైతు భరోసాపై :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్ఆర్ రైతు భరోసా పేరును అన్నదాత సుఖీభవగా మార్చారు. ఇప్పుడు కౌలు రైతు చట్టంతో పాటుగా రైతు భరోసా అమలు పైన మంత్రి అచ్చెన్నాయుడు కీలక ప్రకటన చేసారు. గత ప్రభుత్వంలో వెబ్ ల్యాండ్ పేరుతో రైతు భరోసా ఎగ్గొట్టారని.. ప్రతి రైతు భూమిని వెబ్ ల్యాండ్‌లో పెడతామని, గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు జరగకుండా రైతుభరోసా ఇస్తామని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెనాయుడు పేర్కొన్నారు. ఇప్పుడున్న కౌలు రైతు చట్టం రద్దు చేస్తామన్నారు. ఓసీ కౌలు రైతుకు రైతు భరోసా ఇవ్వకూడదని చట్టంలో పెట్టారని వెల్లడించారు.

# జగన్.. అసెంబ్లీకి వచ్చి ఆ పేర్లు చెప్పే దమ్ము లేదా?



అమరావతి: రాష్ట్రంలో ఇప్పటికీ తెదేపా కార్యకర్తలపై దాడులు కొనసాగుతున్నాయని ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తూ దిల్లీ వీధుల్లో సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని వైకాపా అధ్యక్షుడు జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.మంత్రి నారా లోకేశ్ రెడ్‌బుక్ గుర్తొస్తే ఆయనకు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో అనిత మాట్లాడారు."రాష్ట్రంలో 36 హత్యలు జరిగాయని దిల్లీలో జగన్ అబద్ధాలు చెప్పారు. హత్యకు గురైనవారి పేర్లు అడిగితే ఆయన చెప్పలేకపోయారు. అసెంబ్లీకి వచ్చి ఆ పేర్లు చెప్పే దమ్ము జగన్‌కు లేదా?అసెంబ్లీలో అడగకుండా దిల్లీలో మాట్లాడితే ఏం లాభం?రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆయన కుట్ర చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలా ప్రవర్తించారో మర్చిపోయారా? శాంతిభద్రతల గురించి మాట్లాడే హక్కు ఆయనకు ఉందా?. హెూంమంత్రిగా జగన్‌ను అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నా. హత్యల వివరాలు అందిస్తే తగిన విచారణ చేయిస్తాం. తప్పుడు వివరాలు ఇచ్చినట్టు తేలినా చర్యలు తీసుకుంటాం.

# మూడోసారి ఓటమిని జీర్ణించుకోలేకే.. కాంగ్రెస్ ఇలా..!

## ధర్మేంద్ర ప్రధాన్ విమర్శలు



దిల్లీ: నీట్ (యుజీ) వ్యవహారంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం విద్యార్థుల ఓటమి కాదని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.వరుసగా మూడోసారి ఎన్నికల్లో ఓడిపోవడంతో కాంగ్రెస్ బాధ్యతారాహిత్య వైఖరిని ప్రదర్శిస్తూ చిల్లర రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. పేపర్ లీక్‌లు, అవినీతికి కాంగ్రెస్ పార్టీ తండ్రి లాంటిదని ఆరోపిస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. పరీక్షల పవిత్రతకు సంబంధించి ఎలాంటి వ్యవస్థాగతమైన ఉల్లంఘన జరగలేదని సర్వోన్నత న్యాయస్థానమే స్పష్టంగా చెప్పిందన్నారు. కాంగ్రెస్‌కు కేంద్ర ప్రభుత్వంపై గానీ, సుప్రీంకోర్టుపై గానీ నమ్మకం లేదని మండిపడ్డారు.రాజస్థాన్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో అక్కడ పేపర్ లీక్ అయిన విషయం ఆ పార్టీ అధ్యక్షుడు ఖర్గేకు తెలియదా? అని ప్రధాన్ ప్రశ్నించారు. వారి ప్రభుత్వ హయాంలో లీక్‌లు జరిగితే ఎందుకు మిన్నకుండిపోయారని ప్రశ్నించారు. పేపర్ లీకేజీల నేపథ్యంలో దేశ ప్రజలు వరుసగా మూడోసారి కూడా కాంగ్రెస్‌ను తిరస్కరించారనీ.. అందువల్ల పతనమవుతున్న తన రాజకీయ ప్రాభవాన్ని నిలబెట్టుకొనేందుకే ఇలా అవాస్తవాలు, అర్ధ సత్యాలు, అరాచకానికి పాల్పడుతున్నారని విమర్శిం చారు. ఖర్గేకు గానీ, రాహుల్‌గాంధీకి గానీ విద్యా ర్థుల భవిష్యత్తుపై ఆందోళన లేదని.. వారు తమ, ఒక కుటుంబం భవిష్యత్తు గురించే ఆందోళన చెందుతున్నారని వ్యాఖ్యానించారు. ఇకనైనా దేశ పరీక్ష విధానం, దాని ప్రతిష్టను దిగజార్చి విద్యార్థుల భవితతో ఆడుకోవడం మానుకోవాలని హితవు పలికారు.

# అసెంబ్లీలో ఆరుగురు ప్యానెల్ స్పీకర్లు-బీజేపీఎల్పీ నేతగా విష్ణు..!



అమరావతి :ఏపీ అసెంబ్లీలో ఇవాళ కీలక నియామకాలు జరగబోతున్నాయి. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ స్పీకర్ చింతకాయల అయన్నపాత్రుడు వీటిపై దృష్టిపెట్టారు. ఇందులో ప్యానెల్ స్పీకర్లతో పాటు బీజేపీ శాసనసభాపక్ష నేత, విప్ ల నియామకాలు ఉన్నాయి.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అసెంబ్లీని సజావుగా నిర్వహించుకునేందుకు వీలుగా ఈ నియామకాలు చేపడుతోంది. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన రానుంది.ఏపీ అసెంబ్లీలో ప్రస్తుతం స్పీకర్ గా అయన్నపాత్రుడు వ్యవహరిస్తుండగా.. ఆయనకు సపోర్ట్ గా ఉండేందుకు నలుగురు ప్యానెల్ స్పీకర్లను నియమించుకోవాలని ఈ మధ్యే సీఎం చంద్రబాబు ఆయనకు సూచించారు. దీంతో ఆరుగురు ప్యానెల్ స్పీకర్లను ఆయన నియమించనున్నారు. ఇందులో టీడీపీకి చెందిన వరదరాజుల రెడ్డి, జ్యోతుల నెహ్రూ, కోళ్ల లలితకుమారి, జనసేనకు చెందిన మండలి బుద్ధప్రసాద్, వైసీపీకి చెందిన దాసరి సుధ కూడా ఉన్నారు.మరోవైపు బీజేపీ శాసనసభాపక్ష నేత నియామకానికి కూడా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆమోదముద్ర వేశారు. బీజేపీ శాసనసభాపక్ష నేతగా సీనియర్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును నియమించాలని, అలాగే పార్టీ విప్ గా ఆదినారాయణరెడ్డిని నియమించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాసిన లేఖను పరిగణనలోకి తీసుకుని వీరిని నియమించారు. బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు ప్యానెల్ స్పీకర్ల జాబితాలోనూ చోటు సంపాదించడం విశేషం.

# ఖనిజాలు, గనులపై రాష్ట్రాలు రాయల్టీ విధించొచ్చు: సుప్రీంలో కేంద్రానికి ఎదురుదెబ్బ

దిల్లీ: ఖనిజాలు, గనులపై రాష్ట్రాలు రాయల్టీ విధించే విషయంలో సుప్రీంకోర్టులో కేంద్రానికి ఎదురుదెబ్బ తగిలింది. ఖనిజాలు, గనులు కలిగిన భూములపై రాయల్టీ విధించే హక్కు రాష్ట్రాలకు ఉందని స్పష్టం చేసింది.ఈ మేరకు 8:1తో విస్తృత ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. ఖనిజాలు సమృద్ధిగా కలిగిన ఒడిశా, ఝార్ఖండ్, పశ్చిమ్ బెంగాల్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఈ తీర్పు వల్ల ప్రయోజనం చేకూరనుంది. ఇప్పుడు ఆ రాష్ట్రాలు తమ భూభాగంలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న సంస్థలపై అదనంగా మొత్తాన్ని వసూలు చేయడానికి వీలుకలగనుంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజా తీర్పు వెలువరిస్తూ.. రాయల్టీ, ట్యాక్స్ ఒకటి కాదని వ్యాఖ్యానించింది. అయితే తొమ్మిది మంది బెంచ్‌లో ఎనిమిది మంది ఒకే రకమైన తీర్పు ఇవ్వగా..జస్టిస్ బీవీ నాగరత్న మాత్రం భిన్నమైన తీర్పు



ఇచ్చారు.గనులు, ఖనిజాల నియంత్రణ, అభివృద్ధిపై పార్లమెంటుకు గంపగుత్త అధికారాన్ని రాజ్యాంగం కట్టబెట్టలేదని గత విచారణలో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. రాష్ట్రాలకూ వాటిపై నియంత్రణాధికారం, అభివృద్ధి హక్కులుం టాయని తేల్చి చెప్పింది. ఖనిజాలపై పార్లమెంటుకున్న పన్ను విధించే అధికారం అనేది రాష్ట్రాల నియంత్రణాధికా రాన్ని తుడిచి పెట్టేస్తోందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది.గనులు, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టం-1957 (ఎంఎండీఆర్) ప్రకారం.. ఖనిజాలపై రాయల్టీని పన్నుగా పేర్కొనవచ్చని, దీనిపై పార్లమెంటుకు గంపగుత్త అధికారముందని మైనింగ్ కంపెనీల తరఫున సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే వాదించారు. దీనిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 1989లో ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ వర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. రాయల్టీని పన్నుగా గుర్తించవచ్చని తీర్పు చెప్పింది.అయితే 2004లో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం వర్సెస్ కేశోరాం ఇండస్ట్రీస్ లిమిటెడ్ కేసులో తీర్పు చెబుతూ.. 1989 నాటి తీర్పులో అచ్చుతప్పులు దొర్లాయని, రాయల్టీ.. పన్ను కాబోదని స్పష్టంచేసింది. దీంతో రెండు విభిన్నమైన తీర్పులు రాగా.. అప్పట్లో ఈ వివాదాన్ని తొమ్మిది మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి కోర్టు అప్పగించింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఫిబ్రవరిలో దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. మార్చిలో తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా కీలక తీర్పు వెలువరించింది.

# విమాన టికెట్ ధరల ఆకస్మిక పెంపుపై ఎంపీల ఫిర్యాదు.. స్పందించిన కేంద్రమంత్రి



దిల్లీ: దేశీయ విమానయాన సంస్థ 'ఎయిర్ విస్తారా'లో టికెట్ ధరలు ఆకస్మికంగా పెరుగుతున్నాయంటూ లోక్‌సభలో కొందరు ఎంపీలు ఫిర్యాదు చేశారు.స్పీకర్ ఓం బిర్లా కూడా దీనిపై ఆందోళన వ్యక్తం చేయడంతో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందించారు.లోక్‌సభలో గురువారం ప్రశ్నోత్తరాల గంట సమయంలో డీఎంకే ఎంపీ దయానిధి మారన్ ఈ సమస్యను లేవనెత్తారు. ఎయిర్ విస్తారా లో చెన్నై నుంచి దిల్లీకి తాను టికెట్ బుక్ చేసుకునేందుకు ధర చూడగా తొలుత రూ. 25వేలు చూపించిందని తెలిపారు. బుకింగ్ ప్రాసెస్ పూర్తయ్యాక పేమెంట్ చేసేటప్పుడు మాత్రం ఆ ధర రెండు నుంచి మూడు రెట్లు పెరుగుతుందని అన్నారు.దీనిపై వెంటనే ఓం బిర్లా స్పందిస్తూ.. ఇతర ఎంపీల నుంచి కూడా తనకు ఇలాంటి ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందని సభాపతి అభిప్రాయపడ్డారు. దీనికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు బదులిస్తూ.. ఈ అంశంపై దర్యాప్తు చేపడుతామని తెలిపారు. సామాన్యపౌరులకు కూడా విమాన ప్రయాణం అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తామన్నారు. "వినియోగదారుడే దేవుడు. మాకు వారే ప్రథమ ప్రాధాన్యం. చౌక విమానయానం కోసం సాధ్యమైనంత మేర ప్రయత్నాలు చేస్తాం. అంతర్జాతీయ మార్గాల్లోనూ హాలిడే సీజన్లలో టికెట్ ధరలు అధికంగా ఉంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపైనా దర్యాప్తు జరుపుతాం. అయితే, ప్రస్తుత నిబంధనల ప్రకారం.. విమాన టికెట్ ధరలను ప్రభుత్వం నియంత్రించలేదు. రద్దీ, సెలవులు, విమాన ఇంధన ధర, పోటీ వంటి అంశాలపై ఈ ధరలు ఆధారపడి ఉంటాయి" అని కేంద్రమంత్రి వివరించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# పట్టణ ప్రజలందరికీ శుద్ధ జలాన్ని సరఫరా చేయాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 25 : పట్టణ ప్రజలందరికీ శుద్ధ జలాన్ని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. బాపట్ల పట్టణంలోని పరిసర ప్రాంతాలలో కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, నూతన ఎస్ ఎస్ ట్యాంక్ ప్రతిపాదిత స్థలం, శుద్ధ జల కేంద్రం, తాగునీటి సరఫరా విభాగం, మురుగునీటి కాలువలు, డంపింగ్ యార్డ్, పారిశుద్ధ్య కార్యక్రమాలు, సంజయ్ గాంధీ కాలనీ, కలెక్టరేట్ లోని పోలీస్ కవాతు మైదానం, తదితర ప్రాంతాలలో కలెక్టర్ కలియతిరిగారు. బాపట్ల ప్రజల తాగునీటి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ చెప్పారు. కొండుబొట్లపాలెం సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సామర్థ్యం 860 మిలియన్ లీటర్ల కాగా ప్రస్తుతం ఎనిమిది అడుగుల మేర బురద మేట వేసిందన్నారు. 100 ఎకరాలలో విస్తరించి ఉన్న ట్యాంకులో పూడికతీత పనులు చేపట్టాలంటే ప్రత్యామ్నాయంగా రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు లేదన్నారు. సమీపంలోనే 100.8 ఎకరాల స్థలంలో చెరువు నిర్మించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రైవేట్ స్థలం కొనుగోలు చేయడానికి రూ.14 లక్షలు అవసరమౌతాయని అంచనాలు వేశామన్నారు. పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీరు విడుదలవుతున్నందున జిల్లాలోని తాగునీటి



చెరువులన్నీ నింపుతున్నామన్నారు. మరో నాలుగు రోజుల్లో ట్యాంక్ పూర్తిగా నిండుతుందన్నారు. పట్టణ ప్రజలకు రెండు నెలలకు సరిపడా నీరు ఉందని, నీటి సరఫరాకు ఎలాంటి సమస్య లేదన్నారు. తదుపరి జల శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. జల శుద్ధి కేంద్రంలో కలియ తిరిగారు. కాపర్ సల్ఫేట్, బ్లీచింగ్ ప్రక్రియ, క్లోరినేషన్ ప్రక్రియ తదుపరి శుద్ధ జలం తయారీ విధానాలు, సరఫరా ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు. నీటి సరఫరాలో అంతరాయం లేకుండా రోజు మార్చి రోజు తాగునీరు సరఫరా అయ్యేలా చూస్తామన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంటువ్యాధులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. 0.2 పిపిఎం ప్రకారం శుద్ధ జలాలను ప్రజలకు సరఫరా చేస్తున్నామన్నారు. పైప్ లైన్ లీకేజీ నియంత్రిస్తామన్నారు. వర్షాకాలంలో మురుగు నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లేలా మురికి కాల్వలలో పూడికతీత పనులు చేపట్టామన్నారు. తదుపరి మూలపాలెం సమీపంలోని 19.50 ఎకరాలలో డంపింగ్ యార్డ్ ను ఆయన పరిశీలించారు. చెత్త సంపద కేంద్ర వినియోగంలోకి తీసుకురావాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుంచి కేటాయించిన సంబంధిత ఏజెన్సీలు చెత్త సంపద కేంద్ర నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. 35 వేల మెట్రిక్ టన్నుల చెత్త రీసైక్లింగ్ చేయాల్సి ఉందన్నారు. లేకుంటే సంబంధిత సంస్థలకు నోటీసులు జారీ చేయాలన్నారు. జిందాల్ పవర్ ప్లాంట్ కు మరికొంత చెత్త పంపడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆయన పలు సూచనలు చేశారు. మురుగునీటి కాలువలలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పోలీస్ కవాత్ మైదానంలో నిర్వహించడానికి నీరు నిల్వ లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, డిఈ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థి ఆల్రౌండ్ ప్రతిభ కలిగి ఉండాలి

కడియం,: కడియం ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ వారి ఆదేశాల మేరకు శిక్ష సప్తాహ్ ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా ఏ.వి.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కడియం లో సాంస్కృతి కార్యక్రమాలు చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షుత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు ఆట,పాటల్లోనూ ముందుండాలని తెలియజేశారు. మండల విద్యాధికారి వై. నాగేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు ఆల్రౌండ్ ప్రతిభ కలిగి ఉండాలని విద్య ఒక్కటే కాదని ఈ సందర్భంగా తెలియజేశారు.

# జిల్లా ఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 25 : జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించి తుషార్ డూడి ను గురువారం సత్కరించారు. అందుబాటులో ఉన్నటువంటి మెడికల్ సర్వీస్, స్పెషాలిటీ సర్వీసులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ హక్ మాట్లాడుతూ గత కొంతకాలంగా ఐఎంఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి మెడికల్ క్యాంపు గురించి, గత సంవత్సరం ఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో సూర్య ఖాళీ ఫంక్షన్ ప్లాజా నందు నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో పోలీసు సిబ్బందికి అందించిన వైద్య సేవ ల గురించి వివరించారు. తమ వంతు బాధ్యతగా ఉచిత మెడికల్ క్యాంపులు, ఉచిత వైద్య సలహాలుప్రజలకు, అందుబాటులో ఉంచుటకు కార్యచరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఈ విధమైన సేవలను ప్రజలకు మరియు పోలీసు లకు సేవలు అందించటం అభినందనీయం అన్నారు. అలాగే బాప ట్లలో గత కొంతకాలంగా కొంతమంది వ్యక్తులు చేస్తున్న దందాలు, బ్లాక్ మెయిల్స్ తమ దృష్టికి వచ్చాయని, ఇండియన్ ఫీవర్ కోడ్ లో వైద్యులకు కల్పిస్తున్నటువంటి రక్షణ చట్టాల గురించి వివరిస్తూ, ఈ చట్టాలను ఒక పోస్టల్ రూపంలో ప్రజలకు, వైద్యులకు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించే విధంగా ప్రతి హాస్పిటల్, ల్యాబ్స్, స్కాన్ సెంటర్లో విధిగా ప్రదర్శించాలని అన్నారు. విధులకు ఆటంకం కలిగించే అరాచక శక్తులపై ప్రత్యేక దృష్టిని సారించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెక్రెటరీ డాక్టర్ మధు సాల్మన్, పాలపర్తి మనోజ్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రైవేట్ బస్సుల దోపిడీని అరికట్టాలి



రాయల్ జర్నలిజం ( విజయవాడ ) జులై 25 : రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ని కలిసి తదనంతరం మీడియా సమక్షంలో మాట్లాడుతు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య రాష్ట్రంలో ప్రైవేట్ బస్సుల దోపిడి నానాటికి పెరుగుతుంది ప్రైవేట్ ట్రావెల్స్ ఆపరేటర్లు డిమాండ్ ను బట్టి టికెట్ల ధరలు పెంచేస్తున్నారు విమాన చార్జీలకు తీసిపోనట్లుగా అధిక మొత్తంలో బస్సు టికెట్లు ధరలు పెంచి ప్రయాణికుల ముక్కు పిండి వసూలు చేస్తున్నారు రవాణా శాఖ అనుమతులు లేనప్పటికీ పలు సర్వీసులు నడుస్తున్నాయి తనిఖీ చేయాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు కడప నుంచి విజయవాడకు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు టికెట్ ధర రూ. 1900 లు వసూలు చేస్తున్నారు ప్రైవేట్ ట్రావెల్స్ లో ఏ బస్సు ఎక్కిన 1000 పై మాటే ఇది సాధారణ రోజుల్లో అదే వీకెండ్ పండుగల సమయంలో అయితే 2000 పై మాటే గతంలో సంక్రాంతి దసరా వంటి పండుగ సీజన్లో టికెట్ చార్జీలు అధికంగా పెంచేశారు ఇప్పుడు పండుగ పబ్బాలతో పని లేకుండా ప్రయాణికుల డిమాండును బట్టి రేట్లు పెంచేసి దండుకుంటున్నారు ఈ పరిస్థితి ఒక్క కడప విజయవాడ బస్సులకే పరిమితం కాలేదు వరుసగా రెండు మూడు రోజులు సెలవులు వస్తే చాలు ప్రైవేట్ ట్రావెల్స్ పండుగే పండగ సెలవులకు విజయవాడ హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లి వారి దృష్టిలో ఉంచుకొని ఈ దోపిడీ పర్యాన్ని కొనసాగిస్తున్నారు రైల్లో ప్రయాణించాలంటే అప్పటికప్పుడు వ్యక్తులు దొరికే పరిస్థితి ఉండదు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలనుకున్న అక్కడ అరోకార సర్వీసులో నడుస్తున్నాయి దీంతో చాలామంది వీధి లేక అందుబాటులో ఉన్న ప్రైవేట్ ట్రావెల్స్ ను ఆశ్రయిస్తున్నారు దీనినే అవకాశం గా తీసుకొని కృష్ణానుసారం టికెట్లు రేట్లు పెంచుకో పెంచుకుంటూ పోతూ క్యాష్ దోపిడీ చేస్తున్నారు వీరి దోపిడీపై నియంత్రణ లేకపోవడంతో ప్రయాణికుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ ముత్యాల రాష్ట్రంలో విచ్చలవిడిగా కొనసాగుతుంటే అడ్డుకట్టు వేయాల్సిన అధికారి యంత్రాంగం మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తోంది ఒక తనిఖీ లేదు టికెట్ ధరలు దోపిడి నివారణ చర్యలు లేవు గతంలో తరచు అధికార గణం దాడులు చేస్తూ ఎంతో కొంత భయం సృష్టించడంతో ధరలు కొంత అదుపులో ఉండేది కానీ ఇప్పుడు అదే ఆర్డిఓ అధికారుల పేరుతో ఫ్రీ టికెట్లు రిజర్వ్ అవుతున్నాయి ఆర్డిఓ అధికారుల పరిచయస్తులకో బంధువులకు సన్నిహితులకు ప్రతినిత్యం టికెట్లు రిజర్వ్ అవుతున్నట్లు సమాచారం వీటికి తోడు ట్రావెల్స్ నిర్వాహకుల నెలవారీగా చేతులు తడిపిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ అధికారుల ప్రైవేట్ బస్సు ఆపరేటర్ల టికెట్ల ధరలను నియంత్రించాలని తక్షణం దాడులు నిర్వహించి ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాల్సిందిగా కోరుతున్నాను.

# విద్యార్థుల అవగాహన కోసమే ఓరియంటేషన్

రాయల్ జర్నలిజం ( రాయచోటి జులై 25 : అన్నమయ్య మయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా స్టెప్ విభాగపు సీఈవో సి. సాయి గ్రేస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అంకితభావంతో తరగతి గదిలోని పాఠాలను ప్రయోగశాలల యందు నిర్ధారించుకొని తరగతి పాఠ్యాంశాలపై పూర్తి అవగాహనతో అభ్యసించాలని, లక్ష్యసాధనలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుండి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగ పోటీ పరీక్షలకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని, చదివే వయసులో మత్తు పదార్థాలకు మరియు సోషల్ మీడియాకు బానిస కాకుండా అనుకున్న లక్ష్యాన్ని అధిగమించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ వై. భాస్కర్ వర్మ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అకాడమిక్ అంశాలతో పాటు లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై పట్టు సాధించి కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ఎం . సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కోర్సు కోసం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలను ఎంచుకున్న విద్యార్థినీ విద్యార్థులకు మరియు




తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు ఎంతోమంది సాఫ్ట్వేర్, బ్యాంకింగ్, ప్రభుత్వ , ప్రైవేటు ,అఖిల భారత సర్వీసులు యందు అత్యున్నత హోదాలో స్థిరపడ్డారని యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి గోల్డ్ మెడల్స్ మరియు ప్రతిభ అవార్డులు సాధించారని వివరించారు. ప్రస్తుతం విద్యార్థులకు పారిశ్రామిక అవసరాలను తీర్చే పాఠ్యాంశాలను ప్రవేశపెట్టి, ప్రయోగశాలలకు అధిక ప్రాముఖ్యతను కల్పించే నాక్ మరియు అటానమస్ హోదా అతి త్వరలో తమ కళాశాలకు రానున్నదని వివరించారు. కావున దీనికి అనుగుణంగా మొదటి సంవత్సరం నుండే కోడింగ్ , అర్థమెటిక్, లాజికల్ మరియు ప్రోగ్రామింగ్ విభాగాలు యందు ప్రత్యేక శిక్షణ మరియు వనరులు కల్పిస్తున్నామని తెలియజేశారు. మార్కుల కోసం కాకుండా తరగతి అంశాలపై పూర్తిస్థాయిలో విషయపరిజ్ఞానాన్ని విపులంగా బోధించడమే ధ్యేయంగా ముందుకెళుతున్నామని, వివరించారు . కళాశాలలో వివిధ విభాగాలలో అత్యధిక నైపుణ్యం మరియు సుదీర్ఘ బోధన అనుభవం కలిగిన అధ్యాపకుల సహకారంతో ప్రతి సెమిస్టర్ యందు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నామని తెలియజేశారు.తమ కళాశాల వివిధ శిక్షణ సంస్థలతోఎంఓయూ ఏర్పరచుకుని 100% ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి సంవత్సరం అపేక్ష లాంటి టెక్నికల్ పేపర్ ప్రజెంటేషన్ మరియు సింపోజియం ద్వారా విద్యార్థుల నైపుణ్యతను మరియు సామర్థ్యాన్ని పెంపొందిస్తూ, క్రీడలు, ఎన్.ఎస్.ఎస్ మరియు ఇతర సామాజిక కార్యక్రమాల యందు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు వివిధ సందర్భాలలో సాధించిన అకాడమిక్ ప్రతిభా పాటవాలను సాంస్కృతిక ప్రదర్శనల చిత్రమాలికను ప్రదర్శించారు.హాజరైన విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో అతిధులను సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ , వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మా భూములు మాకు ఇప్పించండి అయ్యా మహాప్రభో



రాయల్ జర్నలిజం (సిద్ధవటం) జూలై 25 : సిద్ధవటం మండలం మాధవరం మేజర్ గ్రామపంచాయతీ ఎస్ కే ఆర్ నగర్ నివాసమున్న నిరుపేద ఎస్సీ కుటుంబాలకు చెందిన మహిళలు వారి భూ సమస్యలపై గురువారం ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం దృష్టికి తీసుకెళ్లారు గత ప్రభుత్వంలో కూడా మాకు అప్పటి ఎమ్మెల్యే మేడ వెంకట మల్లికార్జునరెడ్డి మీకు న్యాయం చేస్తామని చెప్పి మాకు ఏమాత్రం న్యాయం చేయలేకపోయారని మా దగ్గర భూములకు సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నాయని కొంతమంది అగ్రవర్ణాల వారు అడ్డుపడుతూ ఉన్నారని న్యాయం చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ సుగవాసి మాట్లాడుతూ మీ సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తామని మీరు అనవసరంగా ఏ ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగవద్దని పూర్తిగా మీకు భరోసా ఇస్తున్నానని మీ సమస్య నాకు తెలుసు అని కొంతమంది పార్టీ కార్యకర్తలు తెలిపారని మళ్లీ త్వరలో మీతో వచ్చి కలుస్తానని మీకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. మీరు అనవసరంగా ఎవరి మాటలు విని మోసపోవద్దని అన్నారు.

# డయేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డి .ఎల్. పి. ఓ పులి శరత్ బాబు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 25 : అడవి పల్లెపాలెం గ్రామపంచాయతీ లోని పాండురంగాపురం లో గురువారం గ్రామీణ మంచినీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈ.వో. పి. ఆర్. అండ్ ఆర్ .డి, ఇన్చార్జి డి .ఎల్. పి. ఓ. పులి శరత్ బాబు మాట్లాడుతూ డయేరియా వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలోని ప్రజలందరూ పరిశుభ్రమైన తాగునీరు తీసుకోవాలని, కుళాయిల ద్వారా సరఫరా అయ్యే నీరు కలుషితం కాకుండా గ్రామపంచాయతీ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. తినే ఆహార పదార్థాల విషయంలో కూడా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటే డయేరియా లాంటి వ్యాధులను అరికట్టవచ్చునని శరత్ బాబు అన్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ మంజూరు భాష ఆధ్వర్యంలో మంచి నీటి పరీక్షలను గ్రామంలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు డయేరియా పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆరోగ్య శాఖ సిబ్బంది వివరించారు. గ్రామంలో డయేరియా పట్ల జాగ్రత్తల గురించి చైతన్య పరుస్తూ ర్యాలీ, మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జల్ జీవన్ మిషన్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పి. కిరణ్ కుమార్, ఎం. ఆర్. సి శశి కిరణ్, పంచాయితీ కార్యదర్శి బి. రాజశేఖర్, అంగన్వాడి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటిన్లను తెరిచేందుకు ఏర్పాట్లు ముమ్మరం

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 25 : అన్నా క్యాంటీన్ లు ఆగస్టు 15 నుంచి తెరిచేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. అన్నా క్యాంటీన్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. గత అనుభవాలపై స్థానిక ప్రజల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేదల ఆకలిని తీర్చే బృహత్తరమైన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పడగానే రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసే సమయంలో అన్నా క్యాంటీన్ లు పునరుద్ధరిస్తామని ప్రకటించారన్నారు. తక్షణమే అమలుపరిచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆకలితో అలమటించిపోయే నిరుపేదలకు కేవలం ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం పెట్టాలని ఉద్దేశించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న అన్నా క్యాంటీన్లు జిల్లాలోని బాపట్ల, చీరాల, రేపల్లె, అద్దంకి పట్టణ ప్రాంతాలలో పునరుద్ధరించనున్నట్లు వివరించారు. ఆగస్టు రెండో తేదీ నాటికి నిర్మాణ పనులన్నీ పూర్తిచేసి ప్రారంభానికి చర్యలు



తీసుకుంటామన్నారు. స్వాతంత్ర దినోత్సవం నుండి ఐదు రూపాయలకే భోజనం ఇచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. బాపట్ల పట్టణంలోనే గతంలో సుమారు 500 మంది భోజనం చేసేవారని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సహకారంతో మరింత మందికి నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఆయన వెంట బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, మున్సిపల్ కమిషనర్, నిర్మల్ కుమార్, డి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## మన ఆరోగ్యం, మన చేతుల్లోనే 50 డివిజన్లలో విస్తృత ప్రచారం



ఏలూరు, ,జులై 25 (రాయల్ జర్నలిజం): జిల్లాలో గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలతో జనజీవనం స్తంభించి నగర ప్రజలు అల్లాడిపోతున్నారు. అప్రమత్తమైన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి నగర ప్రజలు వ్యాధుల బారిన పడకుండా మన ఆరోగ్యం, మన చేతుల్లోనే అనే నినాదంతో వీధి వీధిన ప్రచార రథంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రతిరోజు ప్రతి వ్యక్తి కాచి చల్లార్చిన గోరువెచ్చ నీటిని తాగాలని, మీరు నివసిస్తున్న పరిసర ప్రాంతాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ కాటుతో డెంగీ వ్యాధికి గురికాకుండా వీలైనంతవరకు నిద్రించే సమయంలో దోమతెరలు కట్టుకోవాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలతో ఉన్న బాలింత మహిళలు తగు జాగ్రత్తలు వహించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

## విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలి

భీమవరం,జులై 25 (రాయల్ జర్నలిజం): జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు .గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంక్షేమ వసతి గృహాల అత్యవసర మరమత్తులపై ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులతో సమావేశమై సమీక్షించారు. సంక్షేమ వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు చదువుతోపాటు, మెరుగైన వసతి కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 46 ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలు నిర్వహిస్తుండగా, వీటిలో 35 వసతి గృహాలు ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఎస్సీ 25, బిసి 09, ఎస్టి 01 వసతి గృహాల్లో ఉన్నాయని,



వీటిలో మరమ్మత్తులను చేపట్టుటకు సుమారు రూ. 2.65 కోట్ల అంచనాలతో గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదన తయారు చేసే సమర్పించడం జరిగిందన్నారు. ఎస్సీ వెల్ఫేర్ కు సంబంధించి తాడేపల్లిగూడెం పరిమళ, తణుకు బాలికలు, పాలకొల్లు ఆనంద నిలయం, పెంటపాడు బాయ్స్ అండ్ గర్ల్స్ వసతి గృహాలలు, బీసీ వెల్ఫేర్ కు సంబంధించి కాళీపట్నం, పాతపాడు వసతి గృహాలు, ఎస్టి వెల్ఫేర్ కు సంబంధించి భీమవరం వసతిగృహం మరమ్మత్తులను అత్యవసరంగా చేపట్టాల్సిఉందని సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ అత్యవసర మరమ్మత్తులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. వసతి గృహాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఏదైనా చిన్న మరమ్మత్తు వచ్చినప్పుడే హెచ్ డ.బ్ల్యు.ఓలు శ్రద్ధ కనపరచి రిపేర్ కు చర్యలు తీసుకుంటే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని సూచించారు. వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు హెచ్.డబ్ల్యూ.ఓలు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా గృహనిర్మాణ శాఖ ఈ ఈ జి.పిచ్చయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి వి ఆర్ కె ఎస్ ఎస్ గణపతి రావు, సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ ఎస్.సత్యనారాయణ, సోషల్ వెల్ఫేర్ హెచ్ డబ్ల్యు ఓ భానుమణి, ట్రైబల్ వెల్ఫేర్ హెచ్.డబ్ల్యూ.ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాజకీయాల్లో జగన్ అనర్హుడు - అక్రమ కేసులు పెట్టిన అధికారులను శిక్షించేందుకు సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి)**

అణచివేసేందుకు యత్నించారని అన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డిపై అతి ఎక్కువగా 60కి పైగా కేసులు పెట్టారని, పల్లా శ్రీనివాసరావు ఇంటిని కూల్చివేసే పరిస్థితి తీసుకురావడంతో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ వచ్చిందని గుర్తు చేశారు. పులివెందులలో పోటీ చేసిన రవీంద్రనాథ్‌పై కేసుపెట్టి జైలులో పెట్టారని, సంగం డెయిరీలో అక్రమాలు జరిగాయంటూ ధూళిపాళ్లను జైలులో ఉంచారని, ప్రభుత్వాధికారులపై దాడి చేశారని కూన రవికుమార్‌పై, మహిళా నేతలపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టారని వివరించారు. ఫర్నీచర్ దుర్వినియోగం చేశారని కోడెల శివప్రసాదరావుపై 18 కేసులు పెట్టారని, ఆ అవమానంతో కోడెల ఆత్మహత్యకు పాల్పడ్డారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. నాటి సీఎం ఇంట్లో ఇప్పుడు కూడా ప్రభుత్వ ఫర్నీచర్ ఉంది అని గుర్తు చేశారు. వంగలపూడి అనిత, అయ్యన్నపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార యత్నం కేసులు పెట్టారని, అచ్చెన్న ఆరోగ్యం సరిగా లేకపోయినా 600 కి.మీ వాహనంలో తిప్పారని తెలిపారు. సంబం ధం లేకపోయినా ప్రశ్నాపత్రం లీకైందని నారాయణపై కేసుపెట్ట దంతో పాటు రఘురామను లాకప్‌లో చిత్రహింసలు పెట్టి వీడియో చూసి నాటి సీఎం పైశాచిక ఆనందం పొందారని వాపోయారు. ఐదేళ్లు సొంత నియోజకవర్గానికి ఎంపీ రఘురామ వెళ్లకుండా చేశారన్న సీఎం.. రఘురామకు సొంత నియోజకవర్గ ంలో కూడా భద్రత లేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

**జై జగన్ అనలేదని:** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంతో పాటు జనసేన కార్యాలయాలపై దాడులు జరిగాయని సీఎం తెలిపారు. జై జగన్ అనలేదని తోట చంద్రయ్యను దారుణంగా చంపారని, డ్రైవర్‌ను చంపి వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ డోర్ డెలివరీ చేశారని తెలిపారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ హయాంలో 300 మంది బీసీలను హత్య చేశారని వివరించారు. టీడీపీ కార్యకర్తలపై 2560 కేసులు నమోదు చేశారని చంద్రబాబు చెప్పారు. ప్రతిపక్ష పార్టీల కార్యకలాపాలను నియంత్రించడానికి జీవో 1 తీసుకొచ్చారని, వైఎస్సార్సీపీ హయాంలో జనసేన నేతలు, కార్యకర్తలపై 206 కేసులు, జగన్ సీఎంగా ఉన్నప్పుడు సొంత చెల్లెలైన షర్మిలపై కూడా 2 కేసులు పెట్టారని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను సందర్శించేందుకు అంగళ్లు ప్రాంతానికి వెళ్లిన తనపై కేసులు పెట్టారని చంద్రబాబు గుర్తు చేశారు.

**ప్రశ్నిస్తే కేసులు, దాడులే:** కొవిడ్ వేళ మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్‌పై, సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేసిన టీచర్లపై, మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టారని సీఎం తెలిపారు. టీచర్లపై పెట్టిన అక్రమ కేసులపై సమీక్షిస్తానని స్పష్టం చేశారు. బాధలు చెప్పుకోవడానికి జగన్ ఇంటికి వెళ్తే ఆరుద్రను చిత్రహింసలు పెట్టారుని, గతంలో జగన్ ఇంటి సమీపంలోనే ఓ మహి ళపై సామూహిక అత్యాచారం జరిగినా స్పందించలేదన్నారు. దొంగతనం నెపం వేసి అబ్దుల్ సలాం మరణానికి కారణమయ్యా రని, జగన్ హయాంలో దేవాలయాలపై దాడులు, అం తర్వేది రథాన్ని తగలబెట్టారని శ్వేతపత్రంలో పేర్కొన్న అంశాలను వెల్లడించారు.

**ఇలాంటి వ్యక్తిని ఎక్కడా చూడలేదు:** వివేకా హత్య కేసులో మ్నొదట గుండెపోటు అని, తర్వాత హత్య అన్నారని, అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు సీబీఐ వెళ్తే అడ్డుకున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. దేశంలో అత్యంత సీనియర్ నాయకుడిని అని చెప్తూ.. తన రాజకీయ చరిత్రలో జగన్ లాంటి వ్యక్తిని ఎక్కడా చూడలేదని చంద్రబాబు అన్నారు. టాటా, రిలయన్స్ సంస్థల అధినేతలకంటే ఎక్కువ సంపాదించాలనేదే జగన్ కోరిక.. జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండేందుకు అనర్హులు అని చంద్రబాబు స్పష్టం చేశారు. కాగా, లా అండ్ ఆర్డర్‌పై మరింత లోతుగా చర్చించాలని, అసెంబ్లీలో మరో సెషన్ నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరగా సీఎం మద్దతుగా స్పందించారు. లా అండ్ ఆర్డర్‌ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, వచ్చే సెషన్‌లో లా అండ్ ఆర్డర్‌పై ప్రత్యేక చర్చ పెడదామన్నారు. శాంతిభద్రతల విషయంలో ఏపీని దేశంలో అగ్రస్థానంలో నిలబెడతామని, రాజకీయ ప్రేరేపిత కేసులపై సమీక్షిస్తామని తెలిపారు. అక్రమ కేసులు పెట్టిన అధికారులను శిక్షించేందుకు సిద్ధం అని స్పష్టం చేశారు. తనకు ప్రాణసమానమైన కార్యకర్తలను పోగొట్టుకున్నానని చెప్తూనే కక్ష సాధింపులు తీర్చుకునేందుకు మనకు ప్రజలు అధికారం ఇవ్వలేదన్నారు. అక్రమ కేసులపై కమిషన్ వేసేందుకు ఆలోచిస్తున్నానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ విద్యా రంగ సమస్యలు పరిష్కరించండి

### డిఇఓకు యుటిఎఫ్ వినతి

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 25 : పాఠశాలల్లో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారం కొరకు యుటిఎఫ్ వినతిని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి హరిప్రసాద్ షేక్ జాబీర్ డిఇఓ శివ ప్రకాశ్ రెడ్డిని కోరారు. ఈరోజు సాయంత్రం డీఈఓ ఛాంబర్ లో ఆయన ని కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం గురువారం అందచేశారు. జీవో 117 రద్దుచేసి, జిఓ 53 ప్రకారం టీచర్లను కేటాయించాలని, ప్రీ ప్రైమరీ తోపాటు 1-5 తరగతులు ఒకే పాఠశాలగా నడపాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్షా విధానం అమలు చేయా లని, ఉన్నత పాఠశాలల్లో తెలుగు లేదా ఉర్దూ, ఇంగ్లీషు మీడి యంలు సమాంతరంగా నడపాలని, ఉపాధ్యా యులను బోధనేతర పనుల నుండి మినహా యించాలని, ఉన్నత పాఠశాలలో బోధనేతర సిబ్బంది నియమించాలని, కిలోమీటరు పైబడి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. మునిసిపల్ పాఠశాలలో పోస్టు అప్ గ్రేడ్ చేసి, ప్రమోషన్లు ఇవ్వాలని, బదిలీలు జరపాలని, మునిసిపల్ టీచర్ల పీఎఫ్ సమస్యను పరిష్కారించాలని, ఎయిడెడ్ ఉపాధ్యా యులు, మినిమం టైమ్ స్కేల్, మోడల్ స్కూల్ టీచర్లకు 010 హెడ్ ద్వారా జీతాలు ఇప్పటికీ అమలు చేయాలి మరియు వారి సర్వీస్ రూల్స్ రూపొందించాలి. కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలి, కెజిబివి పాఠశాలల్లో 'ప్లస్ 'టూ' తరగతులకు ఇంగ్లీషు, తెలుగు బోధించేందుకు వీలు లేకుండా తొలగించిన టీచర్లను కోర్టు ఉత్తర్వుల ప్రకారం తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఇవేకాక, ఇంకనూ అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోక విద్యాశాఖలో అస్తవ్యస్థ ధోరణలు నెలకొన్నాయి. గనుక, విద్యాశాఖ మంత్రి తక్షణమే విద్యారంగంపై దృష్టి సారించి పరిస్థితులను చక్కదిద్దాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) విజ్ఞప్తి చేస్తున్నదనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బి చంద్రశేఖర్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి దావుద్దీన్, ఆడిట్ కమిటీ సభ్యులు ప్రసాద్, రాయచోటి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాఫీజుల్లా, రాజా రమేష్, వీరబల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగర్జున, అమీనుల్లా, చిన్నమండెం మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కోశాధికారి ఆదిల్, లక్కిరెడ్డిపల్లె మండలం ప్రధాన కార్యదర్ రఖీబ్, గుర్రంకొండ మండల నాయకులు నర్సింహారెడ్డి, పెద్దమండెం మండల యూటీఎఫ్ నాయకులు చలపతి, కె.వి పల్లె మండలం ప్రధాన కార్యదర్శి అనిరుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనా పై ఇజ్రాయిల్ జరుపుతున్న అమానుషమైన యుద్ధాన్ని ఆపాలి

### ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం ఏ చిష్తి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 25 : ప్రపంచంలోని అందరు ప్రజాతంత్రవాదులూ ఈయుద్ధాన్ని ఖండించాలని "ఆవాజ్"సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం .ఏ. చిష్టి పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యాన గురువారం జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు టీ. హరిశర్మ అధ్యక్షతన రాయచోటిలో సీఐటీయూ జిల్లా కార్యాలయం నందు జరిగిన "పాలస్తీనా సమాఘీంభావ సదస్సు సదస్సులో ఆయన ప్రసంగిస్తూ1948కి ముందు ప్రపంచపటంలో అసలు ఇజ్రాయిల్ అనే దేశం లేదని, తలదాచుకోవడానికి స్థలం అంటూ ప్రవేశించి క్రమంగా ఆదేశాన్ని ఆక్రమించడం తీవ్ర దోహమన్నారు. చిన్న కారణాలు చూపి యుద్ధం మొదలుపెట్టి అక్కడి మహిళలు, పిల్లలు వృద్ధులు అనే విచక్షణ మరచి, పాఠశాలలు,ఆసుపత్రులు, దేవాలయాలు అన్నింటిపైన ఘోరంగా యుద్ధం చేయడాన్ని వ్యతిరేకించారు. అంతర్జాతీయ నియమాలను ఉల్లంఘించి అమెరికా వత్తాసుతో ఇజ్రాయిల్ జరుపుతున్న ఈదాడులను మానవతా వాదులందరూ ఖండించాలని కోరారు. ప్రపంచంలోని అనేక విశ్వవిద్యాలయలలో పాలస్తీనాకు అనుకూలంగా సాగుతున్న సంఘీభావ ప్రదర్శనలను కొనియాడారు. మనదేశంలో కూడా ఇలాంటి సంఘీంభావ కార్యక్రమాలు మరిన్ని జరపాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ఐ.రా.స కఠిన చర్యలు తీసుకొని గతంలో అంగీకరించిన విధంగా సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సదస్సులో ముస్లిం హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నాయకులు ముల్లా ఇందాదుల్లా మాట్లాడుతూ మానవత్వం చూపిన పాలస్తీనియన్ల పై క్రూరమైన దాడులు చేసి అందరినీ చంపడం దానికి అమెరికా సహకరించడాన్ని ఖండించారు. అమెరికా తన వాణిజ్య అవసరాలకు యుద్ధం కొనసాగాలని కోరుకూంటున్నదని, ఇజ్రాయిల్ కు ఆయుధ సామగ్రి అమ్మి సొమ్ము చేసుకుంటున్నదన్నారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధమైనా మరేఇతర యతరయుద్ధమైనా మానవజాతి కి ముప్పుతెస్తుందని, అందువల్ల యుద్ధాన్ని ఆపి ప్రపంచశాంతి కాపాడాలని కోరారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ఉపన్యసిస్తూ ఇజ్రాయిల్ ను భారత ప్రధాని మోడి సమర్ధిచడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. కులమతభాషా బేధం లేకుండా మానవులు కలసిఉండటాన్ని కేంద్ర ప్రభుత్వం చూడలేదని,అందరినీ విడదీయటమే బిజెపి సిద్ధాంతమన్నారు. ఈ సదస్సులో ఇంకా సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి రామాంజనేయులు, కార్యదర్శి భాగ్యలక్ష్మి,కెవిపిఎస్ నాయకులు వెంకటయ్య ,మాధవయ్య, ముస్లిం హక్కుల పోరాట సంఘం నాయకులు ఖాదర్ భాష సాహుల్ హమీద్ మస్తాన్ వలి, యూసఫ్, అశ్రఫ్ మహ్మద్ అలీ అమీర్జాన్ పిరదోస్ పలువురు విద్యార్థినీ విద్యార్థులు,పురప్రముఖులు పాల్గొన్నారు.

## ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ ని కలిసిన ఐటిడిపి ఛాంపియన్



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూలై 25 : రామసముద్రం మండలం నారా లోకేష్ ని మదనపల్లి ఐటీడీపి ఛాంపియన్ కాశి శ్రీరామ్ అలాగే రామసముద్రం ఐటీడీపి ఛాంపియన్స్ అశోక్ కుమార్ బుధవారం విజయవాడ సెక్రెటరీలో కలవడం జరిగింది అన్నారు.పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియాలో అలాగే నియోజకవర్గంలో పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపిన ఐ టిడిపి కార్యకర్తల సేవలను మీరు గుర్తించాలని నారా లోకేష్ ని కోరడం జరిగింది తెలిపారు.దీనిపై నారా లోకేష్ స్పందిస్తూ ఈ రోజు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది అంటే దానికి ముఖ్య కారణం ఐ టిడిపి సోషల్ మీడియా కార్యకర్తలు అని తెలియజేశారు అని అన్నారు.ఎల్లవేళలా మన పార్టీ ఐ టిడిపి కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు అని అన్నారు. మాకు ఎంత అవకాశం కల్పించిన మా మండల టిడిపి నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలిపారు.

## అధికారులు రెవెన్యూ రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రెవెన్యూ ఆర్ పి. సిసోడియా

రాయల్ జర్నలిజం ( మదనపల్లె ) జూలై 25 : రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని రెవెన్యూ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్ పి.సిసోడియా అధికారులకు సూచించారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన సందర్భంగా మదనపల్లెకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్ పి. సిసోడియా, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, లతో కలిసి గురువారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలోని హెచ్ ఎస్ ఎస్ ఎస్ కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై మూడు జిల్లాల ఆర్డీవోలు, తహసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి.సిసోడియా మాట్లాడుతూ.రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని ప్రతి సబ్జెక్టుపై పూర్తి అవగాహన



కలిగి ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో రెవెన్యూశాఖ అత్యంత కీలకమైందని ప్రతి రెవెన్యూ ఉద్యోగి రెవెన్యూ రికార్డుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రాబోయే రోజులలో ఏ రకమైన అవకతవకలకు పాల్పడకుండా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పక్కాగా రికార్డులు మెయింటినెన్స్ చేయాలన్నారు. 20 సంవత్సరాలు పూర్తి కాకముందే ఎక్కడ కూడా డి.పట్టా ఇవ్వకూడదని ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నట్లయితే సర్వే చేయించాలన్నారు. తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తు ఆన్లైన్ చేయడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు ప్రతి చిన్న విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి సమస్య పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైందని ప్రతి రెవెన్యూ ఉద్యోగి రెవెన్యూ అంశాలలో పూర్తి అవగాహన బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన ఇనాం భూముల రిజిస్ట్రేషన్లు, 22(ఎ) భూ సమస్యలు, 2020-23 సంవత్సరంలో జరిగిన పట్టా భూముల వివరాలు, వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు కన్వర్షన్ చేయుట, చుక్కల భూముల సమస్యలు, అసైన్మెంట్ భూముల వివరాలు, తదితర అంశాలపై డివిజన్ల వారీగా ఆర్డీవోలు, తహసిల్దార్ లతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, జిల్లాల ఆర్డీవోలు, తహసీల్దారులు, ఆర్ ఐలు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు.. వాటర్ ప్యాకెట్లు విక్రయించిన తయారుచేసిన చర్యలు తప్పవు : మున్సిపల్ కమిషనర్ వాసు బాబు

రాయల్ జర్నలిజం రాయచోటి 25: రాయచోటి పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు, వాటర్ ప్యాకెట్లు విక్రయించిన, తయారుచేసిన చర్యలు తప్పవు అని మున్సిపల్ కమిషనర్ వాసు బాబు హెచ్చరించారు.పట్టణంలో ఆటోల దుకాణాలకు సప్లై చేస్తున్న దాదాపు 4000 (40 బ్యాగ్ లు )వాటర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని చెత్త సేకరణ ట్రాక్టర్ లో కంపోస్ట్ కు తరలింపు చేసినట్లు ఆయన తెలిపారు.విచ్చలవిడిగా ఫుడ్ సెఫ్టీ అధికారుల అనుమతులు లేకుండా ప్లాస్టిక్ కవర్లలో తినే,తాగే వస్తువులు ప్యాక్ చేసి క్రయ,విక్రయాలు జరిపితే భారీ జరిమానాలతో పాటు,ఆహార భద్రత చట్టాల కింద కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ఈతనిఖీల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఏపీ చెల్లించాల్సిన బకాయిలివే - చంద్రబాబు వాట్ నెక్ట్స్..!



అమరావతి :ఏపీలో ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నాయి. కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తరువాత ఆర్థిక అంశాల పైన ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ ఈ నెల 26న అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని నిర్ణయించింది.చెల్లించాల్సిన బిల్లుల విలువను అధికారులు తేల్చారు. బిల్లుల చెల్లింపు కేసులు పెద్ద సంఖ్యలో కోర్టుల్లో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఆర్థిక నిర్వహణ పై ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలు కీలకంగా మారనున్నాయి.ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఈ నెల 26న ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులను వివరించనున్నారు. సుదీర్ఘ కసరత్తు తరువాత ప్రభుత్వం నేరుగా తీసుకున్న రుణాల తో పాటుగా కార్పోరేషన్ల ద్వారా సమీకరించిన రుణాల మొత్తాన్ని అధికారులు తేల్చారు. 2019-24 మధ్య రూ.1,41,588 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఉద్యోగులు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు రూ.వేల కోట్లలో ఉన్నట్లు అధికారులు నివేదించారు.చెల్లించాల్సిన బిల్లుల్లో 93 వేల కోట్ల రూపాయల విలువైన బిల్లులను ఇప్పటివరకు ఆర్థిక శాఖ సిఎఫ్ఎంఎస్‌లోకి అప్‌లోడ్ కూడా చేయలేదని సమాచారం. మరో 48 వేల కోట్ల రూపాయల వరకు బిల్లులు అప్‌లోడ్ జరిగినప్పటికీ, చెల్లింపులు జరగలేదని ఆర్థికశాఖ తాజా అధికారులు చెబుతున్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల్లో ఎక్కువ భాగం నీటి పారుదల శాఖకు చెందినవే ఉన్నట్లు సమాచారం. పోలవరంతోపాటు అనేక పథకాలకు 19,324 కోట్లు బకాయిలు ఉన్నాయి. బిల్లులు చెల్లించకపోవడంతో పలువురు కాంట్రాక్టర్లు పనులు ఆపివేసి వెనక్కు వెళ్లిపోయారు.ఆ తరువాత ఆర్థిక శాఖ నుంచి చేయాల్సిన చెల్లింపులు రూ.19,549 కోట్లు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలో రూ.14 వేల కోట్లకుపైగా బకాయిలు ఉన్నట్లు సమాచారం. అలాగే పరిశ్రమల శాఖ, గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, సంక్షేమం వంటి అనేక శాఖల్లో కూడా భారీగా బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికే కొందరు బిల్లుల చెల్లింపుల కోసం న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఇక, ఆర్థిక పరిస్థితిని వివరిస్తూనే..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు దిశగా చంద్రబాబు తీసుకొనే నిర్ణయాల పైన ఆసక్తి నెలకొంది.

# ఎట్టకేలకు అసెంబ్లీకి వచ్చిన మాజీ సీఎం కేసీఆర్..!



హైదరాబాద్ : మాజీ సీఎం, ప్రతిపక్ష నేత కే. చంద్రశేఖర్ రావు ఎట్టకేలకు అసెంబ్లీకి హాజరయ్యారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత కేసీఆర్ సభకు హాజరు కాలేదు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయినప్పుడు కేసీఆర్ కింద పడడంతో ఆయన కాలుకు ఆపరేషన్ చేశారు.దీంతో ఆయన అందరితో పాటు ప్రమాణ స్వీకారం చేయలేదు. ఆ తర్వాత స్పీకర్ ఛాంబర్ లో ప్రత్యేకంగా ప్రమాణం చేశారు.ఆ తర్వాత బడ్జెట్ సమావేశాలు జరిగాయి. అప్పటికీ కేసీఆర్ కోలుకున్నప్పటికీ సభకు రాలేదు. ఈ క్రమంలోనే కేసీఆర్ సభకు ఎందుకు రావటం లేదు అంటూ అధికార పార్టీ నిలదీసింది. కాంగ్రెస్ కు భయపడే కేసీఆర్ సభ కు రావడం లేదని పేర్కొంది. ముఖం చెల్లక సభకు రావడం లేదని ఎద్దేవా చేసింది. ప్రజలు కూడా కేసీఆర్ సభకు ఎందుకు వెళ్లడం లేదని చర్చించుకున్నారు. అయినప్పటికీ కేసీఆర్ బడ్జెట్ సమావేశాలకు హాజరు కాలేదు.తాజాగా కూడా ప్రారంభమైన సమావేశాలకు ప్రారంభంలో హాజరు కాలేదు. కేంద్రం తెలంగాణకు అన్యాయం చేయడంపై అసెంబ్లీలో బుధవారం చర్చ జరిగింది. అయితే తెలంగాణకు అన్యాయం జరిగినా చర్చించడానికి కేసీఆర్ రాలేదని.. కనీసం స్పందించలేదని కాంగ్రెస్ విమర్శించింది.ఒత్తిడి పెరగడంతో కేసీఆర్ ఎట్టకేలకు గురువారం సభకు హాజరయ్యారు. గురువారం బడ్జెట్ ను సభలో భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు.కేంద్ర బడ్జెట్ పై అసెంబ్లీ చర్చ సందర్భంగా కేటీఆర్ తెలంగాణకు అన్యాయం జరిగిందని.. దీనిపై కేంద్ర పోరాటం చేయాలన్నారు. ఢిల్లీకి వెళ్లి ధర్నా చేయాలన్నారు. దీనికి స్పందించిన రేవంత్ రెడ్డి తెలంగాణ కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, మంత్రులను ఎన్ని సార్లు కలిసిన ఫలితం లేక పోయిందని అన్నారు. తెలంగాణకు కేంద్రం అన్యాయం చేసిందన్నారు. కేంద్రంపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని.. కేసీఆర్ కూడా తమతో కలిసి రావాలని కోరారు.

# మమతా బెనర్జీ ప్రకటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్ ప్రభుత్వం!



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో హింసాత్మక పరిస్థితులు తలెత్తిన వేళ బాధితులకు ఆశ్రయం కల్పిస్తామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దుమారం లేపుతున్నాయి.ఈ వ్యాఖ్యల పై బంగ్లాదేశ్ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.మమత వ్యాఖ్యలు ఉగ్రవాదులకు ప్రయోజనం చేకూరేలా ఉన్నాయని బంగ్లా విదేశాంగ వ్యాఖ్యానించింది.ఈ మేరకు భారత్ కమిషన్ కు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ భారత రాయబార కార్యాలయం వద్ద తీవ్ర అభ్యంతకరం వ్యక్తం చేసినట్లు జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి.బంగ్లాదేశ్ గతంలో తూర్పు పాకిస్తాన్లో అంతర్భాగమైనది. తూర్పు పాకిస్తాన్‌లోని బెంగాలీ మాట్లాడే ప్రజలపై పాకిస్తాన్ సైన్యం జాతి అణచివేతను ప్రారంభించింది. ఈ ఘటనలో పదివేల మంది బంగ్లాదేశ్ ప్రజలను పాక్ సైనికులు ఊచకోత కోశారు. దీని తర్వాత 1971లో భారత్ సహాయంతో బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా అవతరించింది.బంగ్లాదేశ్ స్వాతంత్ర యుద్ధంలో పాల్గొన్న సైనికుల కుటుంబాలకు విద్య ఉద్యోగాలలో 30% రిజర్వేషన్లను అప్పటి ప్రభుత్వం ఇస్తున్నట్లు ప్రకటించింది. కొన్నాళ్ల తర్వాత ఈ రిజర్వేషన్‌ను రద్దు చేశారు. అయితే కోర్టు జోక్యంతో ఈ 30% రిజర్వేషన్ మళ్లీ అందుబాటులోకి వచ్చింది. అయితే మళ్లీ 30 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ బంగ్లాదేశ్ విద్యార్థులు నిరసనకు దిగారు. దీంతో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. హింసాకాండలో వంద మందికి పైగా చనిపోయారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం హింసాత్మక ఘర్షణలకు తెగపడే వారిని కాల్చివేయాలని ఆదేశించింది.ఈ స్థితిలో కోల్‌కతాలో అధికార తృణమూల్ కాంగ్రెస్ నిర్వహించిన అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో హింసాకాండలో నష్టపోయిన ప్రజలకు ఆశ్రయం కల్పించేందుకు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నేను బంగ్లాదేశ్ సమస్య గురించి మాట్లాడటం లేదు.దీనిపై మాట్లాడేందుకు కేంద్ర ప్రభుత్వం ఉంది. కానీ బంగ్లాదేశ్ బాధితులు పశ్చిమ బెంగాల్ తలుపులు తట్టినప్పుడు మేము వారికి ఆశ్రయం కల్పిస్తాము. సహాయం కోరుతున్న శరణార్థులకు తగిన గౌరవం లభించేలా చూసుకుంటామని దీదీ హామీ ఇచ్చింది.మమత ప్రసంగం బంగ్లాదేశ్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునేలా ఉందని భారత్ హైకమీషన్ తో బంగ్లా విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతకరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులు, సంఘ విద్రోహులకు ప్రయోజనం చేకూరేలా మమతా బెనర్జీ వ్యాఖ్యలు ఉన్నాయని వారు తెలిపినట్టు జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

# హైపర్ ఆదికి ఎమ్మెల్సీ పదవి.. క్లారిటీ ఇచ్చేశాడుగా..?

అమరావతి : జబర్దస్త్ కమెడియన్ హైపర్ ఆది సొంత కృషి, టాలెంట్‌తో చాలా పేరు తెచ్చుకున్నాడు. బ్యాక్ టు బ్యాక్ అదిరిపోయే పంచులతో కడుపుబ్బా నవ్వించగల సెన్స్ ఆఫ్ హ్యూమర్ అతడి సొంతం.కామెడీ టైమింగ్ కూడా చాలా బాగుంటుంది. జబర్దస్త్ స్కిట్స్‌కే కాదు సినిమాలకి, ఇతర షోలకు కూడా స్క్రిప్స్ రాస్తూ బాగా బిజీ అయిపోయాడు. ఈ నటుడి స్కిట్స్ యూట్యూబ్‌లో కోట్ల వ్యూస్ తో సాధిస్తుంటాయి. సినిమాల్లో కూడా అప్పుడప్పుడు నటిస్తుం ఓటాడు. ఇప్పుడు ప్రీ రిలీజ్ ఈవెంట్లు, ఇతర మూవీ ఫంక్షన్లకూ ఆదిని స్పెషల్ గెస్ట్ గా పిలుస్తున్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గెలుపు కోసం కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. పవన్ వెంట ప్రత్యక్షంగా నడిచాడు. హైపర్ ఆది చిన్నప్పటి నుంచి పవన్‌కు పెద్ద ఫ్యాన్. ఎప్పుడూ ఆయనకు సపోర్టర్ గా నిలుస్తూ వచ్చాడు. జనసేన పార్టీలో కూడా జాయిన్ అయ్యాడు. 2019 అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్టీలో అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తూ వస్తున్నాడు. 2024 ఎన్నికల్లో పార్టీ నిర్వహించిన పెద్ద సభల్లో అదిరిపోయే ప్రసంగాలు ఇచ్చి అభిమానులు, కార్యకర్తల్లో జోష్ నింపాడు.జనసేన గెలవడం తప్పనిసరి అయిన 2024 ఎన్నికల్లో హైపర్ ఆది మెచ్చుకోదగిన సేవలు అందించాడు. పిఠాపురంలో మకాం వేసి సుడిగాలి సుధీర్, గెటప్ శ్రీను, ఆటో రాంప్రసాద్, కిరాక్ ఆర్పీలను ఏకం చేసి ఇంటింటికి ప్రచారం చేశాడు హైపర్ ఆది. వైసీపీపై ఫన్నీగా పంచ్‌లు వేస్తూ జనాల్లో జనసేనకు మంచి మద్దతు లభించేలా చేశాడు. పిఠాపురంలోనే కాదు ఇతర నియోజకవర్గాల్లోనూ కూటమి అభ్యర్థుల కోసం ప్రచారం చేశాడు.టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏపీలో అధికారంలోకి వచ్చిందంటే అందులో హైపర్ ఆది కృషి కాస్తయినా ఉంటుంది. పవన్ కళ్యాణ్ చాలా అవమానాలు, ఛీత్కారాలను భరించి చివరికి భారీ విజయం సొంతం చేసుకున్నారు.

తన విజయం కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానని పవన్ కళ్యాణ్ అనేక సందర్భాల్లో మాట్లాడారు. అంతేకాదు ఆ మాటను నిలబెట్టుకున్నారు. పార్టీ పెట్టిన సమయం నుంచి తన వెంటే అండగా ఉన్న పి.హరిప్రసాద్‌ను ఎమ్మెల్సీని చేసి గొప్ప మనసును చాటుకున్నారు. త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ చేపట్టనున్నారు. జనసేనపార్టీ నేతల్లో కొందరికి పెద్ద పదవులు రానున్నాయి.హైపర్ ఆదికి కూడా ఎమ్మెల్సీ పదవి ఆఫర్ చేశారని, అతడిని చట్టసభలోకి పంపాలని పవన్ నిర్ణయించారని రీసెంట్ గా బాగా వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలు పై తాజాగా కమెడియన్ హైపర్ ఆది స్పందించాడు. ఈ యాక్టర్ "శివం భజే" మూవీలో నటిస్తున్నాడు. మంగళవారం నాడు ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో జరిగింది. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ చేసిన తర్వాత ఆది ప్రెస్‌మీట్‌లో మాట్లాడాడు ఇదే సందర్భంగా పవన్ కళ్యాణ్ గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆయన కోసం ఎన్నికల్లో ప్రచారం చేశానని, ఆయన మంచి మనసును గ్రహించి ప్రజలు గెలిపించారని అన్నాడు.అలానే తనకు ఎలాంటి ఎమ్మెల్సీ, ఇతర పదవులపై ఇంటరెస్ట్ లేదని స్పష్టం చేశాడు. పదవుల కోసం ప్రచారం చేయలేదని, పవన్ అంటే ఇష్టంతో ప్రచారం చేశానని అన్నాడు తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని వస్తున్న వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశాడు. ప్రస్తుతం ఆది కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# పదేళ్ల తర్వాత ప్రజాస్వామ్యం.. మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్ : పదేళ్ల తర్వాత రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనిపిస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బుధవారం ఆమె అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్ హయం లో అసెంబ్లీ లో ప్రొటెస్ట్ చేస్తే సస్పెండ్ చేశారన్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఇక తెలంగాణ ఏర్పడిందే నియామకాల మీద అని, కానీ బీఆర్ఎస్ పవర్ లో ఉన్నప్పుడు, నియామకాల మీద ఫోకస్ పెట్టలేదన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల పైనే దృష్టి పెట్టి, ప్రజలకు దూరం అయిందన్నారు. కానీ తాము చెప్పినట్లే కాంగ్రెస్ అధికారం రాగానే 30 వేల ఉద్యోగాల తో పాటు , జాబ్ నోటిఫికేషన్లు ఇచ్చామన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఆందోళనలు చేయడం హాస్యస్పదమన్నారు. పదేళ్లుగా నిరుద్యోగులు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఉద్యోగాల భర్తీలో ని చిక్కు ముడులను విప్పి నియామకాలు చేపడుతున్నామన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేస్తామన్నారు.

**త్వరలోనే కొత్త పంచాయతీలు..**

త్వరలోనే రాష్ట్రంలో కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. బుధవారం ఆమె అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. నూతన పంచాయతీల అంశంపై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇక1936లో ల్యాండ్ సర్వే చేశారని, ఆ తర్వాత ల్యాండ్ సర్వే జరగలేదన్నారు. అందుకే చాలా గ్రామపంచాయతీలు రెవెన్యూ పంచాయతీలుగా మారలేదన్నారు. గ్రామ పంచాయతీలను రెవిన్యూ పంచాయతీలుగా మార్చేందుకు రెవెన్యూ శాఖతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.ప్రతీ గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్లు, పారిశుధ్య కార్మికుల వేతనల కోసం రూ. 378.88 కోట్లు విడుదల చేశామన్నారు. మారుమూల తండాల్లో రోడ్డు, విద్యుత్ విద్యావ్యవస్థలు సరిగా లేవన్నారు. ఇతర వర్గాల ప్రజలతో సమానంగా మారుమూల తండాల ప్రజల జీవన పరిస్థితులను మెరుగు పరుస్తామన్నారు. అక్కడ రోడ్లు, విద్యుత్, విద్య వ్యవస్థలను చక్కదిద్దుతామన్నారు. త్వరలోనే బడ్జెట్ కేటాయింపులు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1851 ఆవాస గ్రామాలు, తాండాలులు, గ్రామ పంచాయతీగా మార్చబడ్డాయన్నారు.తెలంగాణ ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాల కోసం కేంద్ర గ్రాంట్లతో సమానంగా రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్లను విడుదల చేస్తోందన్నారు. సంవత్సరానికి రూ.5 లక్షల రూపాయల కంటే తక్కువ వార్షికాదాయం ఉన్న పంచాయతీలకు అదనంగా మరో రూ.5 లక్షల రూపాయల నిధులు విడుదల చేస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శిని ప్రభుత్వం నియమించిందన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్, నర్సరీ, పల్లె ప్రకృతి వనం,సెగ్రిగేషన్ షెడ్, శ్మశానవాటిక, క్రీడా ప్రాంగణంను కలిగి ఉన్నాయన్నారు. 6,176 గ్రామ పంచాయతీలకు శాశ్వత భవనాలు లేవని, త్వరలో నిర్మిస్తామన్నారు.

**ఇది ఎన్డీఏ బడ్జెట్.. ఇండియా బడ్జెట్ కాదు**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మంత్రి సీతక్క చురకలు అంటించారు. 'ఇది ఎన్డీఏ బడ్జెట్ ..ఇండియా బడ్జెట్ కాదు' అని ట్విట్టర్ లో విమర్శించారు. తనను బయపెట్టే బాబు, నితీష్ మీద మోడీ ప్రేమ కురిపించారన్నారు. ఏపీ కి రూ.15 వేల కోట్లు, బీహార్ కి రూ. 26 వేల కోట్లు ఇవ్వడానికి కారణం ఇదేనని వెల్లడించారు. ఇది యూనియన్ బడ్జెట్ తరహాలో లేదని, కేవలం కుర్చీ కాపాడుకునే బడ్జెట్ మాత్రమే అని వ్యంగ్యంగా విమర్శించారు.

# ఉద్యానవన పంటలపై ప్రభుత్వం ఫోకస్.. రంగారెడ్డి జిల్లాలో 4 వేల ఎకరాల్లో సాగు



హైదరాబాద్ : గత ప్రభుత్వంలో ఉద్యానవన పంటల సాగుకు ప్రోత్సాహం లభించలేదు. దీంతో అనేక మంది రైతులు ఉద్యానవన పంటలకు దూరమైయ్యారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి.అంతేకాకుండా ఉద్యానవన శాఖను వ్యవసాయ శాఖలో విలీనం చేసే అవకాశాలున్నాయనే ప్రచారం జోరుగా సాగింది. ఆ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది సైతం చేతినిండా పనిలేక అవస్థలు పడ్డారు. కాంగ్రెస్? పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యానవన పంటల సాగుపై దృష్టి పెట్టడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటికే ఉద్యానవన శాఖకు నిర్దిష్టమైన ప్రణాళికలు ఇవ్వడంతో అధికారులు బిజీబిజీగా మారారు. రైతులతో మాట్లాడి వాణిజ్య పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. అధికారులు మండలాల వారీగా వాణిజ్య పంటల వివరాలు సేకరించి రైతులతో చర్చిస్తున్నట్లు తెలుస్తున్నది.


**62 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటల సాగు..**

ఉద్యానవన పంటల సాగుకు పెట్టింది పేరు రంగారెడ్డి జిల్లా. ఒకప్పుడు జిల్లాలో అత్యధిక సాగు పండ్లు, కూరగాయలు, పూలతో ఈ ప్రాంతం కళకళాడుతుండేది. ఇలాంటి ప్రాంతం నేడు పూర్తిగా రియల్ ఎస్టేట్ మయంగా మారిపోయింది. దీంతో ఉద్యానవన సాగు తగ్గిందనే చెప్పాలి. రియల్ ఎస్టేట్ పేరుతో సాగు భూములన్నీ ఎడారులుగా మారిపోయిన దుస్థితి కనిపిస్తోంది. సాగుకు యోగ్యమైన భూములను తిరిగి ఉద్యానవన సాగు వైపు తీసుకొచ్చేందుకు రంగారెడ్డి జిల్లా ఉద్యానవన శాఖాధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జిల్లాలో 29 వేల ఎకరాల్లో పండ్ల తోటలు, మరో 29వేల ఎకరాల్లో కూరగాయాలు, మరో 4 వేల ఎకరాల్లో పూల సాగు ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. అయితే ప్రస్తుతం ఉన్న సాగుకు అదనంగా మరో 4 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు. మొయినాబాద్, ఇబ్రహీంపట్నం, తలకొండపల్లి, యాచారం, కేశంపేట్, ఫారూక్‌నగర్‌మండల్లాలో పండ్లు, మహేశ్వరం, శంషాబాద్, మంచాల, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్?మెట్, కందుకూర్?మండలాల్లో కూరగాయాలు, శంషాబాద్, చేవెళ్ల, కందుకూర్, మహేశ్వరం, కొత్తూర్? మండలాల్లో పూలు సాగు చేస్తున్నారు. మరో 512 ఎకరాల్లో ఆయిల్?ఫామ్? సాగులో ఉంది.

**ఆయిల్ ఫామ్ సాగుకే ప్రాధాన్యం..**

ఉద్యానవన పంటల్లో ఆయిల్?ఫామ్?సాగుకే రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలుస్తున్నది. రంగారెడ్డి జిల్లాలో 4 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటలు సాగు చేయాలని దిశానిర్దేశం చేయగా.. 3 వేల ఎకరాల్లో కేవలం ఆయిల్ ఫామ్?సాగు వేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించినట్లు సమాచారం. ఒక్క ఆయిల్ ఫామ్?మొక్కకు రూ.20 చొప్పున ప్రభుత్వానికి డీడీ రూపంలో చెల్లించాలి. ఒక ఎకరంలో 59 మొక్కల సాగుకు మాత్రమే ప్రభుత్వం అనుమతి ఇవ్వనున్నది. ఇందులో భాగంగానే డ్రిప్ ఇరిగేషన్? కూడా అందుబాటులో ఉంచింది. ఈ సాగు చేసే సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందించనున్నది.5 ఎకరాలకు పైబడిన రైతులకు 80 శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. మిగిలిన పండ్ల తోటలు సాగు చేసే రైతులకు 40శాతం సబ్సిడీతో 357 ఎకరాల్లో సాగుకు ప్రణాళిక తయారు చేశారు. అదేవిధంగా కూరగాయల నారుతో సాగు చేసే రైతులకు 90శాతం సబ్సిడీతో 102 ఎకరాల్లో.. 40శాతం చొప్పున పూలు, ప్లాస్టిక్? సాగు చేసే రైతులకు సబ్సిడీ అందించనున్నారు. పూలు 187, ప్లాస్టిక్? మంచింగ్? కవర్‌తో 250 ఎకరాల్లో సాగుకు ప్రణాళికలు ఉద్యానవన శాఖాధికారులు రూపొందించారు. సెరీకల్చర్ సాగుకు 100 ఎకరాలకు టార్గెట్?చేసుకున్నారు. ప్లాంట్? ఎకరానికి రూ.60 వేలు, ఎస్సీ, ఎస్టీలకు ఎకరానికి రూ.78వేలు, అదే షెడ్డు ఎకరానికి జనరల్? రూ2.50 లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.2.92 లక్షలు చొప్పున పెట్టుబడి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకం కల్పించనున్నది.

# దుర్గాదేవి మండపాల నిర్వాహకులకు గుడ్ న్యూస్.. నిధులు కేటాయించిన సీఎం



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో అతిపెద్ద పండుగైన దుర్గా పూజకు కౌంట్‌డౌన్ స్టార్ట్ అవుతోంది. అయితే.. పండుగకు సంబంధించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమవుతోంది.

**ఇంతకీ.. మమతాబెనర్జీ తీసుకున్న ఆ కాంట్రవర్శీ నిర్ణయమేంటి..?**

పశ్చిమబెంగాల్‌లో దుర్గాదేవి పండుగకు సమయం ఆసన్నమవుతోంది. అతిపెద్ద పండుగైన దుర్గాదేవి నవరాత్రులకు సరిగ్గా 76 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. దాంతో పండుగ ఏర్పాట్లకు సంబంధించి అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుర్గాదేవి మండపాల నిర్వాహకులకు మరోసారి గుడ్ న్యూస్ చెప్పారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులపై వరాల జల్లు కురిపించారు. బెంగాల్‌లోని 43వేల దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులకు ఒక్కొక్కరికి 85వేల రూపాయలు ఇవ్వబోతున్నట్లు సంచలన ప్రకటన చేశారు సీఎం మమత. ఇది గతేడాది ప్రకటించినదానికంటే 15 వేలు ఎక్కువ కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇదే ఇప్పుడు వివాదానికి దారి తీస్తోంది.వాస్తవానికి.. దుర్గాదేవి మండపాలకు ప్రతి ఏడాది నిధులను పెంచేలా సీఎం మమతా బెనర్జీ 2011లో నిర్ణయం తీసుకున్నారు. 2011లో దుర్గాదేవి పండుగ నిర్వాహకులకు ఇచ్చే ప్రోత్సాహం 25 వేలతో ప్రారంభం కాగా.. తాజాగా.. 85 వేల రూపాయలకు చేరుకుంది. దుర్గాదేవి పూజా మండపాల నిర్వహణకు గతేడాది 70వేల రూపాయలు అందజేశారు. ఇక.. ఈ సంవత్సరం 85వేల రూపాయలు ఇస్తామని, నెక్ట్స్ ఇయర్ లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించారు సీఎం మమతా బెనర్జీ. అంతేకాదు.. దుర్గాదేవి మండపాలకు ఇచ్చే విద్యుత్ రాయితీని కూడా 75శాతానికి పెంచుతూ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అయితే.. బెంగాల్ ప్రభుత్వ ప్రకటనలపై పెద్దయెత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు కానీ.. దుబారా ఖర్చుల కోసం వందల కోట్లు కేటాయిస్తుందని మండిపడుతున్నారు. గతేడాది దుర్గాదేవి పూజా మండపాల కోసం 280కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వం.. ఈ ఏడాది 365 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. మొత్తంగా.. విమర్శల సంగతి ఎలా ఉన్నా.. బెంగాల్ ప్రభుత్వ నిర్ణయంపై దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులు మాత్రం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కృష్ణా తీరంలో ఉరుకులు పరుగులు.. రైతులకు చుక్కలు చూపిస్తున్న జింకలు..!



అమరావతి : వన్యప్రాణులైన జింకలు.. చూడడానికి ఎంతో అందంగా ఉంటాయి. చెంగు చెంగున దూకుతుంటే మరెంతో ముచ్చటేస్తుంది. అలాంటి జింకలు వందల సంఖ్యలో కనిపిస్తుంటే ఆనందం వ్యక్తం చేస్తాం.కానీ ఆ ప్రాంతంలో మాత్రం రైతులు శాపంగా భావిస్తున్నారు. కృష్ణ నదీ తీరంలో గుంపులు గుంపులుగా సంచరిస్తున్న జింకలు పంటలను నాశనం చేస్తున్నాయి. అసలు ఏంటీ ఈ జింకల హిస్టరీ.. ఇంతకు ఎక్కడ ఈ స్టోరీ తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవాల్సిందే..!ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని కృష్ణా నదీ తీరంలో జింకలు కలవరపెడుతున్నాయి. మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్, కృష్ణ, నర్వ, మాగనూరు, ఊట్కూర్ తోపాటు మరికొన్ని ప్రాంతాల్లో జింకల బెడద రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను గుంపులు, గుంపులుగా వచ్చి నాశనం చేస్తున్నాయి. పంటలను కాపాడుకునేందుకు రాత్రింబవళ్లు అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ముఖ్యంగా మక్తల్ నియోజకవర్గ ప్రాంతంలోని కృష్ణ, భీమా నదుల పరీవాహక ప్రాంతాల్లో జింకల సంతతి గతంతో పోల్చితే భారీగా పెరిగిపోయింది. 15ఏళ్ల క్రితం నాడు పదుల సంఖ్యలో ఉన్న ఈ జింకలు ఇప్పుడు వేల సంఖ్యకు పెరిగిపోయాయి. నీటి సౌలభ్యం పెరిగి సాగునీరు పుష్కలంగా అందడంతో మక్తల్ నియోజకవర్గంలో పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. అయితే నీటి వనరులు, సాగు విస్తీర్ణంతోపాటు ఈ జింకల బెడద కూడా అదే స్థాయిలో పెరిగిపోయింది. దీంతో మక్తల్ నియోజకవర్గ రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవతోంది.

**గుంపులు గుంపులుగా సంచరిస్తూ !**

తెలంగాణ, కర్ణాటక సరిహద్దులో ఉన్న మక్తల్ నియోజకవర్గంలో కృష్ణా నదీ తీర ప్రాంతంలో నీరు, పంటల సాగు జింకలు ఆకలీ, దప్పిక తీర్చుతున్నాయి. దీంతో కర్ణాటక రాష్ట్రం వైపు నుంచి సైతం జింకలు ఇక్కడికే వస్తూ సెటిల్ అయిపోతున్నాయి. ఈ జింకల గుంపు దాదాపుగా 50 నుంచి 100 వరకు సంచరిస్తు పంటలను తినడం, పాదాలతో తొక్కడం చేస్తున్నాయి. ఈ జింకల మందలకు కొమ్ములతో కూడిన మగ కృష్ణ జింకలు తోడుగా ఉంటాయి. మక్తల్ నియోజకవర్గంలోని రైతులు పత్తి, ఆముదం, చిరుధాన్యల పంటలు పండిస్తుంటారు. అయితే విత్తనాలు విత్తే సమయం నుంచి పంట చేతికి వచ్చే దాక ఈ జింకల బారి నుంచి ఎంతో జాగ్రత్తగా పంటలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. కొంత మంది రైతులు పంటలకు పగలు, రాత్రి కాపాల ఉంటుంటూ మరికొందరు పంట రక్షణ కోసం పోలాల చుట్టు కంచెలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా పగలు, రాత్రి తేడా లేకుండా జింకల గుంపులు చేలల్లో చోరబడిపోతున్నాయి.ఇలా దాదాపు 15ఏళ్ల నుంచి అన్నదాతలకు కన్నీళ్లు మిగులుచ్చుతున్నాయి. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట అంతా జింకల పాలవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలకు వేలు ఖర్చు చేసి విత్తనాలు కొని దుక్కి దున్ని విత్తుతే మొలకెత్తగానే వాటిని తినేస్తున్నాయని చెబుతున్నారు. ఈ జింకలను తాము ఏమి చేయలేకపోతున్నామని, ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. గుంపులు గుంపులుగా తిరుగుతూ పంటలకు నష్టం చేకూర్చుతున్న వీటిని ఇతర ప్రాంతాలకు తరలించాలని రైతులు కోరుతున్నారు.

**జింకల సంరక్షణ కేంద్రం ఏర్పాటు:** పలుమార్లు రైతుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముడుమాల్ లో జింకల సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు అనుమతిచ్చింది. దీంతో జింకల బెడద ఉన్న ప్రాంతాల నుంచి వాటిని ఈ సంరక్షణ కేంద్రాలకు తరలించాలని అటవీశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు నారాయణపేట్ జిల్లా ఎఫ్ఆర్వో వంశీకృష్ణ తెలిపారు. త్వరలోనే ప్రతిపాదనలకు అనుమతులు వస్తే జింకల తరలింపు చేపడతామని వెల్లడించారు. మరోవైపు రైతులు సైతం పంటల రక్షణ కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అవలంభించాలని ఫారెస్టు అధికారులు సూచిస్తున్నారు. వీలైనంత త్వరగా తమకు ఈ జింకల బెడద నుంచి పరిష్కారం చూపాలని మక్తల్ నియోజకవర్గ రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. 15ఏళ్లుగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

# 150కి పైగా రోగాలకు ఒక్కటే ఔషధం.. ప్రాణాలను తగ్గించే. రణపాల ప్రయోజనాలు తెలిస్తే..



అమరావతి : రణపాల ఆకు దళసరిగా ఉంటుంది. దీని రుచి వగరు, పులుపుగా ఉంటుంది. ఈ మొక్క ఆకుల నుండే వేర్లు వస్తాయి. ఈ మొక్కలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబయోల్, యాంటీ ఫంగల్,యాంటీ హిస్టామైన్ తోపాటు అనాఫీలాక్టిక్ గుణాలు అధికంగా ఉంటాయి.రణపాల ఆకు తిన్నా, కషాయం తయారు చేసి తీసుకోవడం,ఆకు రుబ్బి కట్టు కట్టడం ద్వార చాల ఉపయోగాలు ఉన్నాయి. రణపాల ఆకు తింటే 150కి పైగా రోగాలను నయం చేస్తుందని వైద్యనిపుణులు వెల్లడించారు. జీర్ణాశయంలో అల్సర్లు తగ్గుతాయి. అజీర్ణం, మలబద్ధకం సమస్యలను నివారిస్తుంది.రణపాల ఆకులు కిడ్నీల సమస్యలను నివారిస్తుంది. బ్లాడర్ లో ఉండే స్టోన్లు కరిగిపోతాయి. డయాలసిస్ రోగులకు మేలు చేస్తుంది. మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. రణపాల మొక్కలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, అనాఫిలాక్టిక్ లక్షణాలు అధికంగా ఉన్నాయి.కామెర్లు ఉన్నవారు ఉదయం, సాయంత్రం ఈ ఆకుల రసాన్ని 30 ఎంఎల్ తీసుకుంటే వ్యాధి నయం అవుతుంది. రణపాల ఆకులను తినడం వల్ల హైబీపీ తగ్గుతుంది. మూత్రంలో రక్తం, చీము వంటి సమస్యలను నివారిస్తుంది. రణపాలలో జలుబు, దగ్గు, విరేచనాలను నయం చేసే గుణాలు ఉన్నాయి.రణపాల ఆకులను పేస్ట్ లా చేసి నుదుటిపై పట్టీలా వేస్తే తలనొప్పి తగ్గుతుంది. జుట్టు రాలడం తగ్గుతుంది. తెల్ల వెంట్రుకలు రావడం ఆగుతుంది. దీని ఆకులని వేడిచేసి గాయాల పైన పెట్టడడం వల్ల గాయాలు త్వరగా మానుతాయి. ఈ ఆకులని నూరి పొట్టుగా తల పైన పెట్టుకోవడం వల్ల తల నొప్పి తగ్గుతుంది. ఈ ఆకుల పసరుని రెండు చుక్కలు చెవిలో వేసుకుంటే చెవినొప్పి తగ్గుతుంది.

# కాలేజీ ఫీజులోనే ఫైన్ కట్టా మేడం! బాలుడి కంటతడి చూసి లేడీ పీఎస్ఐ కరిగిపోయింది



బాగలకోట్ : రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన ఓ కళాశాల విద్యార్థి రోడ్డుపై నిలబడి జరిమానా విధిస్తున్న పీఎస్ఐ అధికారి కన్ను పడి జరిమానా కట్టేందుకు డబ్బులు లేవని బోరున విలపించాడు.కాలేజీ ఫీజు కట్టేందుకు ఉంచిన డబ్బును ఫైన్‌గా ఇచ్చిన హృదయ విదారక ఘటన బాగల్‌కోట్‌లోని ఇలాకల్‌లో చోటుచేసుకుంది.ట్రాఫిక్ నిబంధనలు పాటించని బైక్ రైడర్‌కు మహిళా పోలీసు అధికారి జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రిపుల్ రైడ్ చేసినందుకు జరిమానా విధించాలని ఇల్లకల్ నగర్ పోలీస్ స్టేషన్ మహిళా పీఎస్ఐ ఎస్.ఆర్. కానీ, కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న బాలుడు, నా దగ్గర డబ్బు లేదు, కాలేజ్ ఫీజు కట్టడానికి నా దగ్గర ఉంచుకున్న డబ్బు ఉంది, దయచేసి తీసుకోండి.బాలుడి వాంగ్మూలాన్ని ధృవీకరించిన తరువాత, మహిళా పిఎస్ఐ ఒక నిమిషం మౌనం వహించి అతని పరిస్థితికి కరిగిపోయింది. బాలుడిని కౌగిలించుకుని ఓదార్చి తమ వద్ద ఉన్న ఫైన్ డబ్బులు తిరిగి ఇచ్చి ధైర్యం చెప్పారు. మహిళా పిఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు బైక్‌లు, స్కూటర్లు ఇచ్చే ముందు 10 సార్లు జాగ్రత్త వహించాలన్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి.

# జూనియర్లను పిరుదులపై కొడుతూ.. నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కాలేజీలో ర్యాగింగ్..



అమరావతి : ర్యాగింగ్ భూతం ఇంకా పట్టి పీడిస్తుంది. ఏపీలోని పల్నాడు జిల్లా నరసరావు పేటలో ఉన్న ఎస్ఎస్ఎన్ ఎయిడెడ్ కాలేజీలో తాజాగా ఈ ర్యాగింగ్ భూతం వెలుగు చూసింది.కొందరు సీనియర్ విద్యార్థులు తమ జూనియర్ విద్యార్థులను దారుణంగా చిత్రహింసలకు గురిచేశారు. కర్రలతో పిరుదులపై విచక్షణా రహితంగా కొడుతూ పైశాచికానందం పొందుతూ వికృత చేష్టలకు పాల్పడ్డారు. అయితే, ఈ ర్యాగింగ్ ఫిబ్రవరి నెలలో జరగగా తాజాగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియో ఒకటి ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది.నరసరావుపేటలో శ్రీ సుబ్బరాయ, నారాయణ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలకు చెందిన హాస్టల్‌లో ర్యాగింగ్ వెలుగుచూసింది. జూనియర్ విద్యార్థులను సీనియర్లు కర్రలతో కొడుతున్నట్లున్న వీడియో బుధవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేసింది. ఈ వీడియోపై నరసరావుపేట పట్టణ, గ్రామీణ సీఐలు విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి, ఈ ఘటన ఫిబ్రవరిలో జరిగిందని తేల్చారు.ఈ కళాశాలలో ఎన్సీసీ ఉండటంతో తల్లిదండ్రులు పిల్లల్ని చేర్పించేందుకు ఆసక్తి చూపుతారు. ఇటీవల దాచేపల్లికి చెందిన ఓ తండ్రి తన కుమారుడిని చేర్పించాలని చూస్తుండగా.. అందులో ర్యాగింగ్ ఎక్కువగా ఉందని సదరు విద్యార్థి ఈ వీడియోను తండ్రికి చూపించారు. అది కాస్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ర్యాగింగ్ వ్యవహారం వెలుగుచూసింది.ఈ వీడియోలో ఎన్సీసీ బ్యాచ్‌కు చెందిన పలువురు సీనియర్ విద్యార్థులు జూనియర్లను చిత్రహింసలు పెడుతున్నారు. రాత్రిపూట జూనియర్లను బయట నిల్చోబెట్టి, సీనియర్లు ఒక్కొక్కరిని గదిలోకి పిలిచారు. ఆపై వారి రెండు మోచేతులు నేలపై పెట్టించి.. కర్రలతో పిరుదులపై విపరీతంగా కొట్టారు. దెబ్బలకు తట్టుకోలేక విద్యార్థులు ఏడుస్తుంటే.. సీనియర్లు నవ్వుతూ పైశాచికానందం పొందారు.

# సిరిసిల్ల పుత్రుడిగా ఉన్నందుకు గర్విస్తున్నాను-కేటీఆర్

హైదరాబాద్ : తన వయసు మరొక ఏడాది పెరిగిందని..మరి కొంచెం పెద్దవాడనయ్యానని అన్నారు కేటీఆర్. తాను బతికి ఉన్నంతవరకు తను లైఫ ఇచ్చిన సిరిసిల్లకు సే చేస్తూనే ఉంటానని చెప్పుకొచ్చారు.రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న నేత కార్మికుల కుటుంబాలకు అండగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. నేత కార్మికుల కుటుంబాలు, వారి పిల్లల విద్యా, భవిష్యత్ అవసరాల కోసం ఆర్థిక సాయం చేయనున్నట్లు తెలిపారు. దాంతోపాటూ హైదరాబాద్‌లో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సమక్షంలో ఆయన తన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్టేట్ హోంలో ఉన్న 100 మంది విద్యార్థినిలకు లాప్‌టాప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల గురించి తన ఎక్స్ ప్లాట్ ఫామ్‌లో ట్వీట్ చేశారు కేటీఆర్.నేను 2009 నుండి 5 పర్యాయాలు సిరిసిల్లకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు కేటీర్. సిరిసిల్ల పెద్ద నేత కమ్యూనిటీకి పేరుగాంచిన ప్రాంతం%ొ%ఇక్కడ 30,352 నేత యూనిట్లు ఉన్నాయి. అయినా కూడా ఇక్కడి వారు ఇంకా బాదలు పడుతూనే ఉన్నారు.వారి అవసరాలకు తగిన సదుపాయాలు సకూరడం లేదు. బీర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సిరిసిల్ల,

ఇతర ప్రాంతాలలోని నేత కార్మికులకు నెలవారీ ఆదాయాన్ని అందించాయి. కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని నిలిపేసింది. దీంతో పవర్ లూమ్ , చేనేత పరిశ్రమ కష్టాలు పడుతోంది. గత కొన్ని నెలల్లో 14 మంది నేతన్నఆత్మహత్యలు (సిరిసిల్లలో 9, ఖమ్మంలో 2, కరీంనగర్‌లో 1, నల్గొండలో 1, గద్వాలలో 1) చేసుకున్నారు. ఇలాంటి దుర్ఘటనల వల్ల నష్టపోయిన చేనేత కుటుంబాలు ఎదుర్కొంటున్న తీవ్ర కష్టాలను తాను కళ్లారా చూశానని కేటీర్ చెప్పారు. అందుకే వారికి మద్దతు అందిండానికి ముందుకు వచ్చానని తెలిపారు.నేను మొత్తం 14 కుటుంబాలను ఆదుకుంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. నాలాగే బీఆర్ఎస్ పార్టీ సహోద్యోగులు కూడా ముందుకు రావాలని కోరుతున్నానని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# హామీల్లో భాగంగా మరో పథకంపై కదలిక వచ్చిందే...?

అమరావతి : ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి.సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు...హామీలు అమలుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి.ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రులు అసెంబ్లీ తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అంశం తెరపైకి వచ్చింది. దీనిపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు.ఈ క్రమంలో ఏపీ మహిళలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం పై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు. నేడు (బుధవారం) ఆయన ఏపీ అసెంబ్లీలో మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని అసెంబ్లీలో చెప్పారు. సంబంధిత శాఖలతో చర్చించుకుని త్వరలో ఈ పథకం పై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.కాగా, ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తామని మేనిఫెస్టోలో ఎన్డీయే హామీ ఇచ్చింది.ప్ర స్తుతం ఉచిత గ్యాస్ సిలెండర్‌లను రాష్ట్ర ప్రభుత్వం అందించడం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. అయితే 2016 నుంచి 24 వరకూ ప్రధాన మంత్రి ఉజ్వల యువజనం పథకం కింద కొంతమందికి ఇస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం పీఎంయూఐ పథకం కింద మొదటి ఉచిత ఎల్పీజీ కనెక్షన్, సిలండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్డీఏ కూటమిలో భాగంగా మా మ్యానిఫెస్టోలో మహిళలకు ఉచిత గ్యాస్ సలెండర్‌లకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉచిత గ్యాస్ సిలెండర్ గురించి త్వరలో నిర్ణయం తీసుకొని వివిధ శాఖలతో చర్చించి సభా ముఖంగా మరోసారి వివరాలు తెలియజేస్తామన్నారు. రాష్ట్రంలో త్వరలోనే 674 కోట్లు ధాన్యం బకాయిలు రైతులకు అందించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. గతంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను రైతు సహాయ కేంద్రాలుగా మార్చుతున్నామని నాదేండ్ల మనోహర్ తెలిపారు.

# విద్యుత్‌లో కొత్త ప్రయోగం.. ఇక భారత్ కష్టాలు తీరినట్టేనా?



అమరావతి : మనిషి రోజూవారీ కార్యకలాపాల నుంచి దేశ ప్రగతి వరకు ప్రతి పనికి శక్తి వనరులు అయిన విద్యుత్తు, ఇంధనాలు కావాలి. అన్ని రకాల ఆర్థిక కార్యకలాపాలకు ఇవి అత్యంత అవసరం.అందుకే వాటి ఉత్పత్తి వీలైనంత ఎక్కువగా జరుగుతుంది. పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా దేశ వ్యాప్తంగా సంప్రదాయ , సంప్రదాయేతర పద్ధతుల్లో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు వేగంగా విస్తరిస్తున్నాయి.థర్మల్, జల, అణు విద్యుత్ తో పాటు చమురుశుద్ధి కేంద్రాలు ప్రధానమైనవి, ప్రత్యేకమైనవి. ప్రస్తుతం అణు విద్యుత్ పెంపుపై పలు రాష్ట్రాలు దృష్టి సారించాయి. ఇందులో భాగంగా ప్రపంచంలోనే మొట్ట మొదటి సారిగా కోల్డ్ ఫ్యూజన్ టెక్నాలజీతో క్లీన్ ఎనర్జీని తయారు చేసేందుకు టేబుల్ టాప్ న్యూక్లియర్ రియాక్టర్‌ను హైలెన్ సంస్థ ప్రవేశ పెట్టింది. హైదరాబాద్ కి చెందిన స్టార్టప్ సంస్థ దీనిని తయారు చేసింది.అయితే టేబుల్ టాప్ న్యూక్లియర్ రియాక్టర్ తయారీ కోసం ఎలాంటి రేడియో ధార్మిక పదార్థాలు ఉపయోగించలేదని, ఈ రియాక్టర్ వల్ల ఎలాంటి రేడియో ధార్మిక వ్యర్థాలు బయటకు రావని హైలెన్ సంస్థ సీఈవో సిద్ధార్థ దురై రాజన్ తెలిపారు. కోల్డ్ ఫ్యూజన్ టెక్నాలజీకి సంబంధించి ఈ సంస్థ భారత ప్రభుత్వం నుంచి పేటెంట్ హక్కుని సొంతం చేసుకుంది.ఈ క్లీన్ ఎనర్జీలో పలు రకాల సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని పలువురు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అణు విద్యుత్ తయారు చేసే సమయంలో దాని వ్యర్థాలు ఎక్కడ నిల్వ చేయాలనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ యురేనియం సమస్యే కడప జిల్లాను చుట్టుముట్టుంది. ఇదే విదేశాల్లోని నార్వే దేశంలో ఈ అణు విద్యుత్ తయారైన తర్వాత వచ్చే వ్యర్థాలను వెయ్యి అడుగులు లోతు గొయ్యి తీసి భూమిలోకి పంపిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ప్రస్తుతం ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకపోయినా భవిష్యత్తు తరాలకు మాత్రం ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. మరి మన దగ్గర ఎలాంటి విధానాన్ని అనుసరిస్తారో చూడాలి.

# వైసీపీకి గట్టి షాకిచ్చిన నేతల్లో ముందువరసలో రావెల.. ఘాటుగానే విమర్శించాడుగా!



అమరావతి : ఈ ఏడాది ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీకి మైండ్ బ్లాంక్ అయ్యే స్థాయిలో షాకిచ్చిన నేత ఎవరనే ప్రశ్నకు ఏ మాత్రం సందేహం అవసరం లేకుండా రావెల కిషోర్ బాబు పేరును సమాధానంగా చెప్పవచ్చు.ఎన్నికల ఫలితాలు వెలువడిన రెండు రోజులకే ఆయన పార్టీకి గుడ్ బై చెప్పడం గమనార్హం. రాజీనామా చేసిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాధికారం తెస్తానన్న జగన్ ఆ దిశగా అడుగులు వేయకపోవడంతో పార్టీ వీడానని రావెల అన్నారు.2014 సంవత్సరంలో తెలుగుదేశం తరపున పోటీ చేసి గెలిచిన రావెల నవ్యాంధ్రప్రదేశ్ కు తొలి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా చేశారు. అయితే వేర్వేరు కారణాల వల్ల ఆయన 2018 సంవత్సరంలో జనసేనలో చేరారు. ఆ తర్వాత రావెల జనసేనను కూడా వీడి బీజేపీలో చేరారు. ఆ తర్వాత బీజేపీని కూడా వీడి బీఆర్ఎస్‌లో చేరి అక్కడ కూడా ఇమడలేక చివరికి వైసీపీ కండువా కప్పుకున్నారు.ఈ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలు కావడం రావెల వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఎన్నికల ఫలితాల తర్వాత దళితుల సంక్షేమం తెలుగుదేశం పార్టీతో సాధ్యం అవుతుందని ఆయన కామెంట్లు చేశారు. రావెల టీడీపీలో చేరడం ఖాయమని ప్రచారం జరగగా ఆయన మాత్రం పొలిటికల్ ప్లాన్‌ను ప్రకటించలేదు. వైసీపీలో ఎన్నికల ఫలితాల తర్వాత రాజీనామా చేసి షాకిచ్చి జంపింగ్ లు మొదలుపెట్టిన నేత ఈయనేనని చెప్పవచ్చు.రావెల కిషోర్ బాబు కొన్ని వారాల క్రితం పవన్ కళ్యాణ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. రావెల కిషోర్ బాబు రాజకీయాల్లో మరింత బిజీ అయ్యి పొలిటికల్ కెరీర్ పరంగా సంచలన విజయాలను సొంతం చేసుకోవాలని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు చేస్తున్నారు. రావెల కిషోర్ బాబు ఒకవైపు సమాజ సేవ చేస్తూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ కోసం తన వంతు ప్రయత్నిస్తున్నానని వెల్లడించారు.

# జీఎస్టీ ట్యాక్స్ శ్లాబ్‌ను మూడుకు తగ్గించే యోచనలో ప్రభుత్వం?



అమరావతి : వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) విధానాన్ని క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందులో భాగంగా పన్నుల శ్లాబ్‌ల సంఖ్యను నాలుగు నుంచి మూడుకు తగ్గించాలని భావిస్తున్నట్టు సమాచారం.ప్రస్తుతం ఉన్న విధానంలో ఉత్పన్నమయ్యే వర్గీకరణ సమస్యలను పరిష్కరించేందుకు ఈ చొరవ తీసుకోనున్నట్టు ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు(సీబీడీటీ) ఛైర్మన్ సంజయ్ అగర్వాల్ బుధవారం ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. 2017, జూలైలో ప్రవేశపెట్టినప్పటి నుంచి జీఎస్టీ పన్నుల విధానం ఎంతో మెరుగుపడింది. దీన్ని సమీక్షించేందుకు, మరింత సరళీకరించేందుకు ప్రభుత్వానికి అవకాశాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం మెరుగ్గా ఉంది.ఇది అంతకుముందు కంటే 11.7 శాతం పెరిగింది. ఏప్రిల్ నెలలో రూ. 2.10 లక్షల కోట్లతో ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయిలో రాబడి నమోదైంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం శ్లాబ్‌లను మూడు విభాగాలకు కుదించడం వల్ల జీఎస్టీ ఆదాయంపై ప్రభావం ఉండదని సంజయ్ అగర్వాల్ వివరించారు. త్వరలో జీఎస్టీ పన్నుల శ్లాబ్‌లో సంస్కరణ జరుగుతుందనే భావిస్తున్నట్టు ఆయన తెలిపారు.

# Verdict, Supreme Court Upholds States' Rights On Mineral Tax Royalty

The Supreme Court on Thursday upheld state governments' right to levy royalty on mineral-bearing land, reasoning they had competence and power to do so.This will benefit mineral-rich states like Odisha, Jharkhand, Bengal, Chhattisgarh, Madhya Pradesh, and Rajasthan, as their governments can now charge additional levies on mining companies operating in their territories.The landmark 8:1 verdict was delivered by a bench led by Chief Justice DY Chandrachud, which ruled 'royalty' is not the same as 'tax'; Justice BV Nagarathna delivered the dissenting verdict.The eight-judge verdict, read by the Chief Justice, said "royalty is a contractual (consideration) paid by lessee to lessor" and that Parliament "does not have power to tax mineral rights under Entry 50, List I"."We hold that both royalty and debt rent don't fulfil the ingredients of tax," the Chief Justice said.The verdict also said there is no provision in the MMDRA (the Mines and Minerals (Development and Regulation) Act) that "imposes limitations on state to tax minerals".Justice Nagarathna said allowing states to tax mineral rights would lead to "unhealthy competition between states to derive revenue... the national market could be exploited... this would lead to a breakdown of the federal system, in the context of mineral development".The centre had argued only Parliament has the power to impose taxes on minerals.

Right To Tax Affects Federal Balance?

In March, the Chief Justice had asked Solicitor General Tushar Mehta, appearing for the centre, if this contention affects dis-



